కమనీయం శ్రీసీతారాముల కళ్యాణం ...!



నవతెలంగాణ-వరంగల్

శ్రీరామ సుగుణధామ రఘువంశ జలధి సోమ.. సీతా మనోభిరామ సాకేత సార్వభౌమా... అంటూ శ్రీరామచంద్రుడిని కీర్తిస్తూ భక్తులు పులకించిపోయారు. శ్రీరామనవమి సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు తరలివచ్చారు. జగదానందుడి కళ్యాణాన్ని కనులారా వీక్షించి, ఊరువాడ పులకించింది. వినయగుణ సంపన్నుడు.. శ్రీరామచంద్రుడు.. జానకిమాతను తనదేవేరిగా చేరుకున్న అరుదైన సందర్భం. లోకనాయకుని దివ్య కల్యాణోత్సవం విశ్వ కళ్యాణంగా భాసిల్లింది. మంగళస్నానాలు.. కంకణ ధారణలు.. నూతన వస్త్రాలంకరణలు.. ముత్యాల తలంబ్రాలు.. పండితుల వేదమంత్రాల ఘోషతో రాములవారు సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేసిన ఘట్టం నేత్రానందాన్ని కలిగించింది. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ప్రధాన రామాలయాలతో పాటు గ్రామీణప్రాంతాల్లోని ఆలయాల్లో స్వామివారి పెళ్లి సంబరాలు అంబరాన్ని తాకాయి. శ్రీరామ, జయరామ.. జయ జయ రామ పారాయణాలు, మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. భక్తులే పెళ్లి పెద్దలుగామారి సీతమ్మను రామునికి కన్యాదానం చేశారు. కానుకలను సమర్పించి భక్తిసాగరంలో మునిగిపోయారు. శ్రీ సీతారాముల పెళ్లి సందడిని కనులారా వీక్షించి తరించారు. భక్తితో ప్రణమిల్లి పారవశ్యం చెందారు. వడపప్పు పానకాలను ప్రసాదంగా స్వీకరించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలతో కోలాహలం నెలకొంది. పోటెత్తిన భక్తులతో రామమందిరాలన్నీ కిక్కిరిసిపోయాయి. కాగా, శ్రీసీతారాముల కళ్యాణ వేడుకల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శ దంపతులను దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

ధాన్యాన్ని శుద్ధి చేసి కాంటాలు పెట్టాలి : డీసీఓ



నవతెలంగాణ-పర్వతగిరి

రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ లో శుద్ధి చేసిన తర్వాతనే కాంటాలుపెట్టాలని డిసిఓ సంజీవరెడ్డి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఐకేపీ ఉద్యోగులు, సిబ్బందికి సూచించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో బుధవారం ఐకెపి వరి ధాన్యం కొను గోలు కేంద్రం,చౌటపల్లి ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిఓ సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ప్యాడి క్లీనర్, మాచర్ మిషన్ టార్ పాలిన్స్, కాంటాలు, సెంటర్ నిర్వహణ పుస్తకాలు తనిఖీ చేశారు. అలాగే రైతులకు తాగునీరు, నీడను ఏర్పాటు చేయాలని సూచించారు. తేమ శాతం 18ఉన్న కాంటాలు నిర్వహించి మిల్లులకు పంపాలని సూచించారు. ఎప్పటికప్పుడు మిల్లుల నుండి ట్రక్ షీట్ల ను తెప్పించుకొని రైతుల వివరాలను ట్యాబ్‌లో వెంటనే ఎంట్రీ చేయాలని సూచించారు. తప్పకుండా రైతులు తమ ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్‌లో శుద్ధి చేయించి కాంటాలు పెట్టాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి,సి సిలు కాంతయ్య, రమాదేవి, సుధాకర్, రవీందర్ రాజు, వివోఏలు కరుణ, రజిత, ఆరుణ, మార్కెట్ కమిటీల మెంబర్స్, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

సీపీ చొరవతో నిరుపేదకు దక్కిన ఇంటిస్థలం

- హర్షం వ్యక్తం చేస్తున్న నగరవాసులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మిల్స్ కాలనీ స్టేషన్ పరిధిలో పేదోడి స్థలాన్ని ఆక్రమించుకున్న వారి నుండి విచారణ చేసి పేదోడికి ఇప్పించిన పోలీసుల పని తీరు పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే వరంగల్ చింతల్ బ్రిడ్జ్ సమీపంలో ఓ వృద్ధుడి తన కూతురు వివాహం కోసం 1996లో 270 చదరపు గజాల భూమి ని కొనుగోలు చేసి పెట్టుకున్న స్థలం కబ్జాకు గురికావడంతో కబ్జాకి పాల్పడిన వారిపై సీపీ ఆదేశాల మేరకు కబ్జా చేసినటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసు కొని భూ బాధితునికి తన స్థలాన్ని అప్పజెప్పారు. అదేవిధంగా తమ భూమి తమకు రావడంతో భూ యజమాని ఇక్బాల్, ఆయన కూతురు మిల్స్ కాలని సీఐ మల్లయ్యను మర్యాద పూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మల్లయ్య మాట్లాడుతూ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమార్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్‌కు చెందిన పత్తికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరిగారి ప్రీతమ్ ఆదేశాల మేరకు బుధవారం డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పత్తి కుమార్‌కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా డిసిసి అధ్యక్షురాలు స్వర్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకునిగా ఉన్న కుమార్ గత అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నుండి కే ఆర్ నాగరాజు గెలుపులో కీలక పాత్ర పోషించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకు వెళతున్నారని, ఆయన సేవలను గుర్తించి పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు.

అనంతరం పత్తి కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం, డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, తదితరులకు కతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత బాధ్యతగా పనిచేస్తూ, సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

హనుమాన్ ఆలయానికి గడియారం బహుకరణ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని పాత మగ్దుంపురం గ్రామంలో శ్రీరామనవమి పర్వద్వినాన్ని పురస్కరించుకొని స్థానిక హనుమాన్ దేవాలయంలో బుధవారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి అమ్మ - నాన్న ఐలమ్మ , మల్లయ్య జ్ఞాపకార్థం గోడ గడియారాన్ని ప్రధానార్చకులు గోవర్ధన రామాచార్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నన్నుమాస కరుణాకర్, బండారి సత్యం, పోలేపల్లి బిక్షపతి, కట్బూరి లక్ష్మణచారి, దేవి మేడం తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-రాయపర్తి

వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ బీఎస్.చారి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా మొరంతరలిస్తే చర్యలు

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి సింగరాజు పల్లె గ్రామ శివారు పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా జెసిబి సహాయంతో మొరం తీస్తూ ట్రాక్టర్లతో తరలిస్తుండగా దామెర ఎస్సై కొంక అశోక్ తన సిబ్బందితో వెళ్లి జెసిబి ని నాలుగు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

- వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం ఆర్ఓ ప్రావీణ్య, జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రాధికగుప్తాలతో కలసి వరంగల్‌జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వరంగల్ (ఎస్సీ) పార్లమెంట్ నియోజక పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, ఏఈఆరోలు, జిల్లా నోడల్ అధికారులతో ఎలక్టోరల్ రోల్స్ స్వీకరణ పరిష్కరణ, సువిధ దరఖాస్తుల పరిష్కరణ, వల్నరబిలిటీ మ్యాపింగ్, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టీ, పనితీరు, రోజువారీ నివేదికలు, వెబ్‌కాస్టింగ్ చేసే పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోస్టల్ బ్యాలెట్ -ఫారం-12డీ సేకరణ, ఎక్స్‌పెండేచర్ సెన్సిటివ్ పాకెట్స్ , పోలింగ్‌స్టేషన్లో కనీస వసతుల కల్పన, పోలింగ్‌స్టేషన్‌లో పోలింగ్ అధికారుల, సిబ్బంది పేర్ల వివరాల ప్రదర్శన, సహాయ వ్యయఅధికారులు నమోదు చేసిన రోజువారీ నివేదిక, స్వాధీనం చేసుకున్న నగదు, తిరిగి ఇచ్చేసిన వివరాలు, ఎన్నికల సామగ్రి స్వీకరణ రశీదుపై స్థితి తదితర అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం చేసే అభ్యర్థుల వాహనాల అనుమతులకు సువిధ ద్వారా రిటర్నింగ్ అధికారి పరిధిలో మంజూరు చేయాలని, సభలు, సమావేశాలకు సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు లేదా ఎన్నికల అధికారుల స్థాయిలో మంజూరు చేయాలన్నారు. ఎస్ఎస్‌టిలు గురువారం ఉదయం నుండి విధులు నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేయాలన్నారు.ఆయా ఎన్నికల అంశాలపై నియమించిన అధికారులు సకాలంలో నిర్ణీత నమూనాలు రోజువారి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి సెంట్రల్ అధికారులను వేర్ రిజర్వ్ గా ఉంచుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస పోలిక సదుపాయాలు తక్షణమే పూర్తి కావాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలోఅధికారులు సిబ్బంది బీ ఎల్ఓ ల వివరాలు ప్రదర్శించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ 12 ఫారం స్వీకరణ ఎసెన్షియల్ సర్వీసె స్, 85 ఏళ్ల పైబడ్డ వద్ధుల, దివ్యాంగుల హోమోటింగ్ ఈనెల 25 లోగా పూర్తి చేయాలన్నారు. గత ఎన్నికల ఆధారంగా ప్రతీ స్టేషన్‌లో దివ్యాంగుల సౌకర్యార్థం అవసరమైన వీల్ చైర్లతో పాటు వాలంటీర్స్‌లను అందుబా టులో ఉంచుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓలు శ్రీనివాస్, వైవి గణేష్, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, పరకాల వరంగల్ పశ్చిమ వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డిఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటేష్, సీడందత్తు, మంగీలాల్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, సంజీవరెడ్డి, పుష్పలత, సౌజన్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా పెద్దచెరువు మాటు మరమ్మత్తు పనులు

- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం..ఇంజనీర్‌ల పర్యవేక్షణ కరువు
- రూ.40 లక్షల నిధులు నీళ్ల పాలు



నవతెలంగాణ-నర్సంపేట

మాధన్నపేట పెద్దచెరువువాగు మాటు నిర్మాణ పనుల్లో నాణ్యత కొరవడింది..నిర్మాణ పనులు నాసిరకంగా చేపడుతున్నా ఇంజనీరు అధికారులు పట్టింపు కరువైంది. రూ.40లక్షల నిధులతో మంజూరైన చెక్ డ్యామ్ మరమ్మత్తు పనులపై పర్యవేక్షణే లేకుండా పోయిందని ఆయకట్టు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చారిత్ర మాధన్నపేట పెద్ద చెరువు కట్టడం పనులపై నిన్నటి మిషన్ కాకతీయ పనుల నుంచి నేటి మరమ్మత్తు పనుల వరకు ప్రభుత్వ కేటాస్తున్న నిధులు కాంట్రాక్టర్‌ల పాలువుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.. ఇందుకు కట్టడాలకు ఆనతిలోనే గండ్లు పడుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా కన్పిస్తుంది.

మట్టితో మాటు నిర్మాణ పనులు..

తొంగిచూడని ఇంజనీర్లు..

మాధన్నపేట పెద్దచెరువు వాగుపై నిర్మించిన మాటు రెండేళ్ల క్రితం భారీ వరదలకు గండిపడింది. పురాత కాలం నాడు నిర్మించిన ఈ చెరువుఎంతో ముందు చూపుతో అద్భుత పరిజ్ఞానంతో నాటి ఇంజనీర్లు నిర్మాణం చేపట్టారు. వాగులో వృథాగా వెళ్లాల్సిన వరద నీటిని కూడా చెక్‌డ్యామ్ ద్వారా అడ్డుకట్ట వేసి దుబ్బకాల్వల్లో నుంచి పంటపొలాలకు సాగు నీరందేలా నిర్మాణం చేసిన ఘనత వారికే దక్కుతుంది. వందల సంవత్సరాల కట్టడం పదిలంగా ఉంటే దానిని మరమ్మత్తు చేయడానికి చేపట్టే పనులు మాత్రం పటిష్టంగా లేకుండా పోయింది.

కాంట్రా క్టర్ చెక్‌డ్యామ్ పక్కనే ఉన్న దుబ్బకాల్వ లో పేరుకపోయిన మట్టినిసిమెంట్, కాంక్రీట్ లో కలిపి నిర్మాణం చేయడం కన్పించింది. ఈ పనుల ప్రదేశంవద్ద ఏఈ, డీఈ, ఇతర వర్క్‌ఇన్‌స్పెక్ట ర్లు లేకుండా పోయారు. ఇంజనీర్లు ఇక్కడకు వచ్చిన దాఖలాలు లేవని అక్కడ పనిచేస్తున్న నిర్మాణ కా ర్మికులు చెప్పడం పనులపై ఎంతటి నిర్లక్ష్యంగా ఉన్నారో చెప్పుచ్చు. వందల యేండ్లక్రితం నిర్మాణం చేసిన కట్టడాలు చెక్కు చెదరకుండ ఉన్నాయి. ఇటీవల కాంట్రాక్టర్‌లు చేపట్టిన నిర్మాణ పనులు మాత్రం కొద్ది రోజుల్లోనే కూలుతున్న తీరు చూస్తున్నాం. ఈ మాధన్నపేట చెరువు కూడా అదే కోవలోకి తీసు కోవాల్సిం దే. ఇప్పటకైనా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఉన్నత ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.





పంచాయితీ కార్యదర్శులపై ఆర్థిక భారం

- సమయానికి అందని బిల్లులు
- కొర్రీలు పెడుతున్న ప్రత్యేక అధికారులు



నవతెలంగాణ-ఖానాపురం

గ్రామపంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగిసిపోవడం పంచాయతీ పరిపాలన ఆర్థిక భారం గ్రామకార్యదర్శులపై పడింది. పని భారంతోపాటు ఆర్థిక భారం కార్యదర్శులపై పడడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోతున్నారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పంచాయతీ కార్యదర్శి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. గ్రామాల్లో ముఖ్యంగా ఎదుర్కొనే పారిశుద్ధ్య నిర్వహణ, మంచి నీటి సరఫరా కార్యకలాపాలు ప్రతిదీ ఆర్థిక అంశాలతో ముడిపడి ఉంటుంది. గ్రామసర్పంచ్‌లు పదవిలో ఉన్నప్పుడు గ్రామానికి సంబంధించిన అన్ని ఆర్థికపరమైన సమస్యలు వారు పరిష్కరించి అనంతరం బిల్లును తీసుకునేవారు. వారి పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. ఆర్థికపరమైన అంశాలలో అప్పులు తెచ్చి మరి పనులు చేయించి సకాలంలో బిల్లులు అందక అప్పుల ఊబిలో పంచాయతీ కార్యదర్శులు మునిగిపోతున్నారు.గ్రామ ప్రత్యేకాధికారులు సైతం కార్యదర్శులకు పూర్తి సహకారం అందించడం లేదని ఆరోపణలు కార్యదర్శుల నుండి వినిపిస్తున్నాయి. ఆర్థిక అంశాలకు సంబంధించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పూర్తి చేయాలంటే ప్రత్యేక అధికారులు అందుబాటులో లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ముందుండి సమస్యలను పరిష్కరిస్తున్నారు. కాగా బిల్లులు చెల్లించే సమయంలో కొందరు ప్రత్యేక అధికారులు కొర్రీలు పెడుతూ మాకు చెప్పలేదంటూ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని గ్రామ కార్యదర్శుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా గ్రామంలో ఎదురయ్యే మంచినీటి సమస్యలు పరిష్కరించిన పిమ్మట బిల్లు చెల్లింపులకై యంబి సమర్పించడంలో నీటిపారుదల శాఖ ఏఈలు సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారని, తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి నెలసరి జీతం నుండి చెల్లించే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామపంచాయతీలలో ప్రతి ఆర్థిక పరమైన పనుల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులపై ఉన్నత అధికారుల ఒత్తిడి పెంచి, నిర్లక్ష్యం వహిస్తే సోకాజు లు, సస్పెండ్ చేస్తామని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కాగా పంచాయతీ కార్యదర్శులకు గ్రామ ప్రత్యేక అధికారులు, ఏఈలు సంబంధిత అధికారులు గ్రామ సమస్యలు పరిష్కరించడంలో సహకరించాలని కోరుతున్నారు.

విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని బోటికాడి తండా, ఉట్టి తండా,హక్యా తండాల పరిధిలో గురువారం శ్రీ అభయాంజనేయ స్వామి,గణపతి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటి నిర్వాహకులు భూక్యా వీరన్ననాయక్, భూక్య రాములు, మోహన్‌లో తెలిపారు. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. నేడు అత్యంత వైభవంగా జరుపుకునే విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆయా గ్రామా ల భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.


సన్నాహక సమావేశానికి తరలిరండి

నవతెలంగాణ-పర్వతగిరి

హనుమకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ నందు నేడు (18) ఉదయం 11:00గం.లకు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్లు,ఆయా గ్రామాల గ్రామపార్టీ అధ్యక్షులు, మహిళా నాయకులు, కిసాన్ సెల్,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ సన్నాహక సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అన్నారం షరీఫ్ దర్గాలో అక్రమ వసూళ్లు

- వక్ఫ్ బోర్డ్ ఇన్‌స్పెక్టర్ కనుసైగల్లో దందా
- హుండీ ఎదుట భక్తులపై సిబ్బంది దౌర్జన్యం
- మామూళ్ల మత్తులో అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీ ఫ్ దర్గాలో గత కొన్ని సంవత్సరా లుగా అక్రమ వసూళ్ల పర్వం జో రుగా కొనసాగుతున్న అధికారులు మాత్రం మామూళ్ల మత్తు లోపడి మాకెందుకులే అన్నట్లు చోద్యం చూస్తూ భక్తులకు పరోక్షంగా తీరని అన్యాయం చేస్తున్నారు.ఈ యా కూబ్‌షా వలీ దర్గాలో భక్తులు ప్రధానంగా కందూరు (మొక్కులు, ఫాతియా) చె ల్లించుకోవడం భక్తులకు ఆనవాయితీ. కానీ ఇప్పుడు ఆ మొక్కులే తీర్చుకోవడమే వారికి కష్టంగా మారింది. భక్తుల నుంచి కందూరు టిక్కెట్లు, కానుకల చెల్లింపుల పేరిట సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. టెండర్‌దారులు సొంత రశీదు టిక్కెట్లు ముద్రించి యథేచ్ఛగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన భక్తులతో ఘర్షణకు దిగుతున్నారు. అవసరమైతే ఒక్కోసారి చేయి చేసుకున్న సంఘటనలు కూడాలేకపోలేదు. అన్నారంషరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ నేపథ్యంలో కులమతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవ భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. కానీ ఇక్కడి కాంట్రాక్టర్లు, సిబ్బంది కట్నాలు, కానుకల పేరిట నిలువు దోపిడీ చేస్తున్నారు.

వివిధ మొక్కులకు సంబంధించి మేక ఫాతియాకు రూ.300లు, కోడి ఫాతియాకు రూ.100లు ధర నిర్ణయించి భక్తుల నుంచి రూ.516లు డిమాండ్ చేస్తున్నారు. యాట కందూరుకు టికెట్ రూ.300లు కానీ ఇందుకు భిన్నంగా రూ.2016లు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలాఉంటే కొబ్బరికాయ టికెట్ తీసుకోవడానికి ఖచ్చితంగా రూ.10లు ఇవ్వాల్సిందేనని ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇక వాహన పూజలకైతే ద్విచక్ర వాహనానికి రూ.100లు అయితే రూ.500లో నుండి రూ.1000ల వరకు, త్రీవీలర్‌కు రూ.150లు అయితే రూ. 1000లు డబ్బులు వసూలు చేస్తున్నారు. పెద్ద వాహనాలకైతే రూ.300లకు భిన్నంగా వారికి ఇష్టం వచ్చే రీతిలో రూ.2 వేల నుండి రూ.3 వేల వరకు ఇస్తేనే పూజలు లేకపోతే బయటకు వెళ్ళమని ఆదేశాలు జారీ చేస్తారు. శుక్రవారం, ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు టికెట్ల రేట్లపై ప్రశ్నించారు. గతంలో మేక ఫాతియాకు రూ.200 ఉండగా ఇప్పుడు రూ.300 చేశారని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ప్రశ్నిస్తే గతంలో అన్నారం దర్గా కాంట్రాక్టు లక్షలలో ఉండేది ఇప్పుడు కోట్లలో అయ్యింది. అందుకే టికెట్ల ధరలు పెంచామంటూ కర్కశంగా సమాధానం చెబుతున్నారు. ఎందుకిలా ? అని ప్రశ్నిస్తే భక్తులతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇక మొక్కుల విషయానికి వస్తే ప్రతీ ఒక్కరూ.1500 సమర్పించాలంటూ భక్తులను కానుకలపేరిట కూడా దోపిడీకి గురచేస్తున్నారు. కందూరు సమర్పించడానికి భక్తులు క్యూలో నిలబడాలి. నిర్వాహకులు ఈ క్యూలైన్ల వద్ద హుండీలు ఏర్పాటు చేశారు. అక్కడ ఇద్దరు లేదా ముగ్గురు నిల్చుని కానుకలు చదివించాలని భక్తులపై ఒత్తిడి తెస్తుంటారు. ఇలా యాకూబ్, గౌస్‌పాక్, మహబూబియా, గుంషావళీ, బోలేషావళి, చెరువుతూముల వద్ద హుండీల పేరిట ఒక్కో కందూరుకు రూ.100 నుంచి రూ.300 వరకు వసూలు చేస్తున్నారు. ఫలితంగా ఒక్క వ్యక్తి కందూరు చెల్లించాలంటే రూ.1500 నుండి రూ.2వేలు వసూలు చేస్తున్నారు. కందూరు డబ్బులు చెల్లించకుంటే భక్తుల నుంచి పల్లాలు, గిన్నెలు లాగేసుకుంటున్నారు. వీరి బాధ భరించలేక భక్తులు ప్రతీ చోట రూ.100 నుండి రూ.500ల వరకు ముట్టజెబుతున్నారు. ఈ అక్రమ వసూళ్లపై స్థానికులు 'నవతెలంగాణ'తో మాట్లాడారు. బలవంతపు వసూళ్లకారణంగా వ్యాపారాలు కూడా సరిగా కొనసా గని దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ అక్రమ వసూళ్ల పర్వానికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్ట ర్, ఆర్డీఓ, ఏసిపి, సిఐ, ఎస్సై, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ సంబంధిత అధికారులకు రాత పూర్వకంగా వినతి పత్రాలు అందజేశారు.

వక్ఫ్ బోర్డు సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి :



గొడుగు రమేష్, స్థానికుడు

దర్గాలో జరుగుతున్న అక్రమ వసూళ్ల దందాకు వక్ఫ్ బోర్డు సిబ్బంది వత్తాసు పలుకుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అధికారులు అర్థం చేసుకోవాలి :



గాడిపెల్లి రాజబాబు, స్థానికుడు

ఈ దర్గాకు మొక్కులు చెల్లించుకోవాల్సి దూర ప్రాంతాల నుండి వచ్చి సాయంత్రమైతే తిరిగి వెళ్లి పోయే వారు ఎలా ఫిర్యాదులు చేస్తారని ప్రశ్నించారు. అధికారులు స్థానికుల ఆరోపణలు పరిగణనలోకి తీసుకోవాలను కోరారు.

అక్రమ వసూళ్లు చేయకుండా చూస్తాం : జి.వెంకన్ననాయక్, ఎస్సై

అన్నారం షరీఫ్ దర్గా లో ఎలాంటి అక్రమ వసూళ్లు జరుగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తూ నియంత్రణకు కషి చేస్తా మన్నారు. స్థానికులు లా అండ్ ఆర్డర్‌ను చేతిలోకి తీసుకోవద్దని అవసరమైతే మా దష్టికి తీసుకురావాలని కోరారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

- **టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్**



నవతెలంగాణ-హన్మకొండ

బదిలీ పొందిన ఉపాధ్యాయులను పాఠశాలల చివరి పని దినం ఏప్రిల్ 23న వెంటనే రిలీవ్ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన హనుమకొండ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బదిలీ పొందిన వారు ఇప్పటికీ కూడా రిలీవ్ కాకపోవడం శోచనీయమని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ముగిసిన వెంటనే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి నిర్వహించాలని అన్నారు. అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం.సదాశివరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా ఇంత వరకు జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్న సిహెచ్ .రవీందర్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా అజ్మీరా రాజారామ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు రవీందర్ రాజు, రాజారాం మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని, జిల్లాలో సంఘపటిష్ఠత కోసం తమ శాయశక్తుల ప్రయత్నాలు చేస్తామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సిఎస్ఆర్ మల్లిక్, కే.మోజెస్, చంద్రయ్య ,నవీన్ కుమార్, సిహెచ్ లింగారావు, ఎం శశిధర్ రెడ్డి, కే సదానందం, మెరుగు ప్రసన్న, జిల్లా కమిటీ సభ్యులు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

మాక్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

- **వరంగల్ కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో నిర్వ హించిన మా క్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వరంగల్ ఎస్సి పార్లమెం ట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణలో సి బ్బంది జాగ్రత్తగా విధులు నిర్వ హించాలని, ఎలాంటి పొరపా ట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నామినే షన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా, ఫొటోగ్రాఫ్, ప్రతిపాదకులు తదితర అంశా లకు సంబంధించి సూచనలు చేశారు. నామినేషన్లపై సిబ్బందికి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ చెప్పారు. ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించి, ప్రతి రోజూ ఎన్నికల సంఘానికి పంపే నివేదికలను నిశితంగా పరిశీలించి పంపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, తహశీల్దార్లు ఇక్బాల్, విజయ్ సాగర్, డిటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మండుటెండల్లో ట్రాఫిక్ పోలీసుల కష్టాలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మండుటెండల్లో ట్రాఫిక్ పోలీసులకు కష్టాలు తప్పట్లేదు. ఒకపక్క ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో పా టు రాష్ట్రానికి వడగాలుల ముప్పు ఉందని వాతావరణ శాఖ హెచ్చరించనప్పటికీ ట్రాఫిక్ పో లీసులకు జంక్షన్‌లలో తిప్పలు తప్పట్లేదు. సిగ్నల్స్ దగ్గరలో వాహన దా రు లు ఒక నిమిషం ఆగడానికే నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి ట్రాఫిక్ పోలీసులు గంటల కొద్దీ మండుటెండల్లో నిలబడి ట్రాఫిక్ ని కంట్రోల్ చేస్తున్నారు. ఎండలో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పడుతున్నప్ప టికి వారి బాధను ఎవరికి చెప్పుకోలేకపోతున్నారు.

మృతుని కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గు డికందుల చందర్ కుటుంబానికి తోటి మిత్రులు రూ.21వేల ఆర్థి క సహాయాన్ని అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు అకుతోట రమేష్, మాటేటి కుమారస్వామి, అచ్చుసుదర్శన్, గడ్డం వెంకటేశ్వర్లు, బిక్షపతి, కుమారస్వామి, జీవన్, సాయిని రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో భూసారం పెంపు



నవతెలంగాణ-శాయంపేట

సేంద్రియ ఎరువులైన పశువులపెంట, చెరువు మట్టి, పచ్చి రొట్టె లాంటి కంపోస్ట్ ఎరువులను వినియోగించడం వల్ల వ్యవసాయ భూములలో భూసారం పెరుగుతుందని ప్రజ్వల సంస్థ కార్యకర్త పోతు సునీల్ అన్నారు. మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో బుధవారం హెచ్ అండ్ యం ఆర్థిక సహకారంతో, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా సునీల్ పాల్గొని మాట్లాడారు. రైతులందరూ వ్యవసాయ భూముల్లో రసాయనిక పురుగు మందులు అధికంగా వినియోగించడం వల్ల సారవంతమైన నేలలు కనుమరుగైపోయి నిస్సహాయత వ్యవసాయ భూములుగా మారుతున్నాయని తెలిపారు. రైతులందరూ తమ వ్యవసాయ క్షేత్రాల నుండి మట్టి నమూనాల సేకరించి భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలు వేసుకుని అధిక దిగుబడులు పొందాలని సూచించారు. మన ప్రాంతంలో ఎన్‌పికే పోషకాలు అధికంగా ఉన్నాయని, సేంద్రియ కర్బనం అతి తక్కువగా ఉండటం వల్ల సరైన దిగుబడి సాధించలేకపోతున్నామని, దీని కొరకు సేంద్రియ కర్బనాన్ని పంట క్షేత్రాల్లో వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిర్వహించాలి

- **పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**
- **అధికారులతో వీసీలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**



నవతెలంగాణ-హనుమకొండ

లోక్ సభ ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఏప్రిల్ 26 నాటికి తుదిఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్‌స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడ అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు.

ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుదన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని,పోటి చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు.

రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంత వరకు ప్రత్యేక ఎంట్రీ ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రాఫీ, ఫోటో గ్రాఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణపై ప్రతిరోజు నివేదికలను సమర్పించాలని, ప్రతి రోజూ దాఖలైన నామినేషన్, అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా,వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏభారీ, డీఆర్వో వైవి. గణేష్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగ పద్మ జ, ఆర్డీవోలు డాక్టర్ నారాయణ, వెంకటేష్, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలు మళ్లీ అందలమెక్కించేనా ?



నవతెలంగాణ-హన్మకొండ

గత పది సంవత్సరాలుగా అధికారానికి దూరమై దాదాపు రాష్ట్రంలో కాంగ్రెస్ అంతరించిపోతున్న సమయంలో అనూహ్యంగా గత ఎన్నికల్లో విజయం సాధించి అధికార బీఆర్ఎస్ పార్టీకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఝలక్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 17 స్థానాల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకుని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా దెబ్బతిస్తుంది అనుకునేంత లోపే రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయాలు, అభ్యర్థుల ఎంపికతో పాటు ఆరు గ్యారంటీల గుబులు కాంగ్రెస్‌ను వెంటాడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదుకున్న ఆరు గ్యారెంటీలే ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు శాపంగా మారనున్నాయా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కర్ణాటక ఫార్ములాను వాడుకుని పార్టీ అధినాయకత్వం స్వయంగా రంగంలోకి దిగింది. స్వయానా రాహుల్ గాంధీ, సోనియా గాంధీలతో రాష్ట్రంలో అధికారంలోకి వాస్తే ఆరు గ్యరెంటీలు అమలు చేస్తామని మ్యానిఫెస్టో విడుదల చేయించారు.

ఇక రాహుల్ గాంధీ తో పాటు రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రైతులకు రూ.2లక్షల రుణమాఫీతో పాటు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు రైతులకు రైతుభరోసా, మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ రూ.2500 పెన్షన్‌లాంటి వంటి హామీలను ఇచ్చి ప్రజలను తమ వైపు తిప్పుకుని విజయం సాధించారు.

రైతులు, మహిళలు, వృద్ధులు, ఆటో డ్రైవర్లలో నిరాశ ...

రాష్ట్రంలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పూర్తయిన రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం, రైతు భరోసా ఊసే లేకపోవడం, కౌలు రైతులకు కూడా ఆర్థిక సహాయం, వరి పంటకు 500 బోనస్ అలాంటి అనేక పథకాలు అమలు కాకపోవడంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి కొనసాగుతుంది. అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.2500లు మహిళలకు ఇస్తామన్న హామీ నెరవేరకపోవడంతో మహిళల్లోనూ వద్దులకు వద్ధాప్య పెన్షన్ నెలకు 4000 ఇస్తానని వారికి కూడా మొండి చేయి చూపడంతో వద్దుల్లోనూ తీవ్ర అసంతృప్తి ఉంది. ఇక మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేయడం ద్వారా ఆటో డ్రైవర్లకు సరియైన ఆదాయంరాక అనేకమంది డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు కొనసాగుతున్నాయి.

ఇలా అనేక హామీలు ఇచ్చి నెరవేరకపోవడంతో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందా అనే సందేహం ఓటర్లలో వ్యక్తమవుతుంది.

దర్గాగా వందల ఎకరాల చెరువుశిఖం కబ్జా : డీఎస్‌పీ



నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలోని కటాక్షపూర్ పెద్ద చెరువు కటాక్ష పూర్, మహ్మద్ గౌస్‌పల్లి, రాలకుంట, నందిగామ గ్రామ శివారులో చెరువు కబ్జా కోరల్లో చిక్కుకొని విలవిల లాడుతుందని ధర్మా సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షెక్ సలీం పాషా అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కటాక్షాపూర్ శివారులో భూములు కోన్న డాక్టర్ ప్రదీప్ రెడ్డి, గాదే రమేష్‌చంద్ర, వడియాల సుజీత్ రావు, వక్కల కిషన్,పంచగిరి కేదారి, ఆయా గ్రామాల పలుకుబడి ఉన్న బడ బాబులు అధికారులతో కుమ్మక్కై, కటాక్షపూర్ చెరువుశిఖం భూమిని వందల ఎకరాలు కబ్జా చేశారని షెక్ సలీం ఆరోపించాడు. కబ్జా చేయాలనే దురుద్దేశంతోనే వారంతా చెరువుకు ఆనుకొని కొంత భూమిని కొన్నారు. ఇదే అదనుగా భావించి సంవత్సరానికి కొంత చెరువుశిఖం భూమిని అధికారుల ప్రజాప్రతినిధుల అండదండల తో ఒక్కొక్కరు 5 నుండి 10 ఎకరాలు కబ్జాచేసి ఒకరు కంచె వేశారు. మరోకరు హద్దు రాళ్ళు,కనీలు పాతారు, ఒకరు ఏకంగా బిల్డింగ్ నిర్మాణం చేశారన్నారు. ఇంత తతంగం నడుస్తున్న రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు పట్టించుకునే పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు.

రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు చెరువు కబ్జా విషయంలో నిర్లక్ష్యం వహిస్తుండటం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చోరవ చూపి కటాక్షపూర్ చెరువును కాపాడి రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మండల రెవెన్యూ అధికారులు స్పందించి కటాక్షపూర్ చెరువును పూర్తిస్థాయిలో సర్వేచేసి హద్దులు ఏర్పాటు చేసి చెరువును కాపాడాలని సలీం డిమాండ్ చేశారు. లేనిఎడల డిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని చెరువు శిఖం భూమిని కాపాడటానికి రైతులు ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించడానికి వెనుకాడ బోమని సలీం హెచ్చరించారు.

హసన్‌పర్తిలో గంజాయి స్వాధీనం : ఆరుగురు అరెస్ట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కలకలం రేపింది. నగర పోలీసు కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు బుధవారం హసన్ పర్తి ఇన్ స్పెక్టర్ సురేష్ నేతత్వంలో పోలీసు బందం వాహన తనిఖీలు నిర్వహించారు. హసన్‌పర్తి పోలీస్ సిబ్బంది రెండు వేర్వేరు చోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో 2కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు ఇన్ స్పెక్టర్ సురేష్ తెలిపారు. ఇన్ స్పెక్టర్ సురేష్ కథనం ప్రకారం.. మండలంలోని ముచ్చర్ల గ్రామ శివారులో జరిగినటువంటి వాహన తనిఖీలో భాగంగా ఒక అనుమానస్పద ఆటోలో సంచరిస్తున్నటువంటి ముగ్గురు వ్యక్తులు ఆటో ఆపకుండా తప్పించుకునే క్రమంలో వారినీ వెంబడించి పట్టుకొని విచారించగా వారి వద్ద ఒకకేజీ ఎండు గంజాయి దొరికింది. అలాగే మరోచోట హసన్‌పర్తి పోలీస్ సిబ్బంది హసన్ పర్తి పెద్ద చెరువు కట్ట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా స్కూటీపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ఆపుచుండగా వారు బండి ఆపకుండా తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసు సిబ్బంది వారిని వెంబడించి పట్టుకొని వారి స్కూటీలో ఒక కేజీ ఎండు గంజాయినీ స్వాధీనం చేసుకున్నట్లు ఇన్ స్పెక్టర్ సురేష్ తెలిపారు. అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన వారిలో హనుమకొండ పెద్దమ్మగడ్డకు చెందిన ఎండీ.సైలాని బాబా, హనుమకొండ సుభాష్ నగర్ కొత్తూరు జెండాకు చెందిన ఎండీ.నవాజ్, హనుమకొండ పోచమ్మకుంటకు చెందిన బొజ్జ పూర్ణచందర్, హసన్ పర్తి గాంధీ నగర్ కు చెందిన బొమ్మాటి సాయి చరణ్, హనుమకొండ ఎన్జీఓస్ కాలనీ రోడ్, శ్రీనగర్ కాలనీకి చెందిన గొట్టే సుమంత్, హనుమకొండ ఎన్జీఓస్ కాలనీ రోడ్, శ్రీనగర్ కాలనీకి చెందిన గొట్టే సుమంత్ ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కుందూరు అశోక్, రాజు, సురేష్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి, పోలీసు సిబ్బంది రాజయ్య, రత్నాకర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

జాలర్లకు చిక్కిన మొసలి



నవతెలంగాణ-నర్సంపేట

మాధన్నపేట పెద్ద చెరువులో డాలర్లకు చిక్కిన మొసలి.. కొన్ని రోజుల క్రితం గుర్తు తెలి యని వ్యక్తులు మొసలిని విడిచి పెట్టగా జాలర్లు చేపలు పట్టేందుకు, పలువురు ఈత కొట్టడాని కి భయాందోళనకు గురయ్యారు. బుధవారం జాలర్లు చాకచక్యంగా మొసలి ని పట్టుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కాంగ్రెస్ 56వ డివిజన్ అధ్యక్షునిగా హరిబాబు



నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 వ డివి జన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొంకా హరిబాబు ను నియమించారు. హరిబాబు మాట్లాడుతూ తన మీద విశ్వాసం ఉంచి ఇట్టి బాధ్యతలు అప్పగించినందుకు వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు, నియామకానికి సహకరించిన వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి , అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మా ట్లాడుతూ దూర ప్రాంతాల నుండి కాకతీయ యూనివర్సిటీ నమ్ముకుని యూనివర్సిటీలో ఉండి ఉంటున్న విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు వారికి సరైనవసతులు కల్పించడంలో విఫలం అయ్యారని అన్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్స్ లో వాటర్ సౌకర్యం కల్పించాలన్నారు. ఏబీఎస్ఎఫ్ నాయకులు హాస్టల్ ముందు విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేయగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు హాస్టల్ డైరెక్టర్ వచ్చి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కేయూ ఇన్చార్జి మచ్చ పవన్ కళ్యాణ్ అధ్యక్షులు దూడపాక నరేందర్ చైతన్య గౌడ్ ప్రదీప్, కార్తీక్, అశోక్, నవ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

నేడు(గురువారం) 132కేవీ కాటారం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కాటారం, కొయ్యూరు, మహదేవపూర్, పలిమెల మండలాల పరిధి లోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాటారం ఏడిఈ, మహదేవపూర్ విద్యుత్ ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు 3-ఫేస్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని సింగల్ ఫేస్ మాత్రమే విద్యుత్ సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. వినియో గదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

మజ్జిగ, తాగు నీరు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని జీడికల్ గ్రామంలో శ్రీ వీరాచల జిడికంటి శ్రీ రామ చంద్రస్వామి దేవాలయం ఆవరణలో శ్రీ రామ నవమి కళ్యాణమహోత్సవం పురస్కరించుకుని వాసవి క్లబ్ ఆఫ్ లింగాలఘనపురం మండల ఆధ్వర్యంలో బుధవారం స్వామి దేవాలయం ఆవరణలో శ్రీ రామ నవమి కళ్యాణం సందర్భంగా విచ్చేసిన భక్తులకి మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. సుమారు వంద క్యాన్‌ల చల్లని తాగు నీరు, 50 డబ్బాల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు దారం అశోక్, సెక్రటరీ మెతుకు అనంత రాములు, కోశాధికారి బెల్దె శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ గొడిశాల శివరామ కృష్ణ, క్లబ్ సభ్యులు బెల్దె శ్రీనివాస్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మధుయాష్కి గౌడ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మగాని విక్రమ్ గౌడ్, బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరగాని క్రాంతి గౌడ్, మాజీ పార్లమెంట్ సభ్యుడు కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం హిమాయతనగర్‌లోని ఆయన నివాసంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ కొడకండ్ల మండల సెక్రెటరీ అరవింద్, నాయకులు మధు, క్రాంతి, శ్రవన్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటమే సీపీఎం లక్ష్యం







- సీపీఎం తరుగొప్పుల, నర్మెట్ట పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి ధర్మభిక్షం

నవతెలంగాణ-తరిగొప్పుల

బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తూ డబ్బు బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం ఉద్యమాలు చేసే పార్టీ ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం తరిగొప్పుల నర్మెట్ట పార్లమెంట్ ఎన్నిక ఇంఛార్జి ధర్మభిక్షం అన్నారు. బుధవారం రోజున తరిగొప్పిల మండల కేంద్రం ప్రచారంలో భాగంగా పాల్గొని వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం ప్రజలకోసం పోరాటాలు చేస్తున్న పార్టీ, ప్రజల కోసం పని చేసే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం పార్టీ ఒకే స్థానంలో పోటీ చేస్తుందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు ఆదరించాలని కోరారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని ఇది అత్యంత ప్రమాదకరమైనదన్నారు. భువనగిరి పార్లమెంట్ స్థానంలో పోటీచేసే అభ్యర్థులందరు కూడా పార్టీలు మారేవారే అని ఎద్దేవా చేశారు. డబ్బు బలం, క్రిమినల్ కేసులు ఉన్న వారిని గెలిపించడం వల్ల దేశానికి నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే ఎండి. జహంగీర్ను ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజ్ఞపురం నర్సింహులు, అంజన్న, బీక్షపతి, ఎల్లయ్య సారయ్య, ఏహ్వాన్ తదితరులు పాల్గొన్నారు

బచ్చన్నపేట : పేదల పెన్నిధి పోరాటాల వారిధి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఎం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జాహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. బుధవారం ఆపార్టీఆధ్వర్యంలో మండలంలోని లింగంపల్లి గ్రామంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కామ్రేడ్ ఎండి జాహంగీర్‌ని గెలిపించాలని లింగంపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో పది సంవత్సరాలు ఉండి పేద ప్రజల పై ధరల భారాలు మోపుతూ పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీ తంగా మోపుతూ ప్రజల నడ్డి విరిచిందని అటువంటి బీజేపీని మళ్లీ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు.నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ ప్రజా సమస్యలపై ప్రజల హక్కుల కోసం పోరాడే భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి జాహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యురాలు తాడూరి వెంకటమ్మ శాఖ కార్యదర్శి తాడెం రాములు, నాయకులు జంగా పోశయ్య, బలంగుల బల రాములు, పొన్నాల రాజవ్వ, నరసింహులు, అమ్మరాజు, రాములు, జ్ఞానేశ్వర్, రుక్కమ్మ, గున్నమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనగామ : భువనగిరి పార్లమెంట్ సిపిఎం ఎంపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీ కార్యక్రమానికి 19న చలో భువనగిరికి తరలి వెళ్లాలని సిపిఎం జనగామ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం పిలుపు నిచ్చారు. బుధవారం జనగామ పట్టణ కేంద్రంలో మైనార్టీ కాలనీ సంజయ్‌నగర్‌లో సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోసం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా లింగం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న సిపిఎం దేశ రాజకీయాల్లో విశిష్టత స్థానాన్ని సంపాదించుకున్నదని తెలిపారు. పేదలు కష్టజీవుల తరపున నీతి, నిజాయితీ పోరాడుతున్నది అంటే సిపిఎం మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడంలో బిజెపి ప్రభుత్వం సంపన్నులను మరింత సంపన్నులుగాచేస్తూ పేదవాడిని మరి పేదవాడిగా చేసినటువంటి దుస్థితి ఉందన్నారు.నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, బిజెపి మతం పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు.ప్రజలు ఆలోచన చేసి నిజాయితీగా పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకురాలు ముష్కట్ల జయ, ఎర్ర రజిత, కళ్యాణ్, అండాలు, సమ్మక్క, లక్ష్మి, చింతల శ్రీలత, గోరి, బి.యాజలక్ష్మి, బుచ్చమ్మ శిలుముల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల విస్తృత వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై లింగారెడ్డి ,కోడకండ్ల ఎస్సై బండి శ్రవణ్ పోలీస్ బృందంతో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.



కేంద్ర బలగాలతో నర్మెట్టలో వాహనాల తనిఖీ

నవతెలంగాణ - నర్మెట్ట

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నర్మెట్ట మండలంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పెద్ద మొత్తంలో నగదు రవాణా, మద్యం ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఉపయోగించే గిఫ్ట్ ఆర్టికల్స్ మొదలైన వాటి గురించి సుమారు రెండు గంటల పాటు నర్మెట్ట శివారులో తనిఖీలు నిర్వహించారు. లోకల్ పోలీసుల ఆధ్వర్యంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ బలగాల సహకారంతో ఈ తనిఖీలు జరిగినవి. గతవారం జరిగిన తనిఖీలలో సుమారు 1,30,000 రూపాయలు నర్మెట్ట ఎస్ఐ సీజ్ చేసి ఎలక్షన్ గ్రీవెన్స్ కమిటీకి తదుపరి చర్య నిమిత్తం పంపినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

సమాజానికి లయన్స్ సేవలు అభినందనీయం : ఆర్డీవో డీఎస్ వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సమాజానికి లయనస్స్ క్లబ్ సేవలు అభినందనీయమని స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రముతో పాటుగా, శివుని పల్లి గ్రామపంచాయితీలకు ఉచితంగా డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌లను అందించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేసిన ఫ్రీజర్లు గ్రామాల్లోని నిరుపేదలకు ఆపదలో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓ ఎదునూరి సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శిల మండల అధ్యక్షుడు తిరునగరి శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సుమలత, కలకోట రంగాచార్యులు, లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ ఆమంచ మధు, ఘనపూర్ కమిటీ బాధ్యులు వీటీ శ్రీనివాస్, గన్ను రమేష్, మాదారపు ధనుంజయ్, ఆర్‌డి చారి, శివునిపల్లి క్లబ్ అధ్యక్షులు బత్తిని సురేందర్, క్లబ్ బాధ్యులు ఎండీ దస్తగిరి, శ్రీనాథ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మేటి రాములు తండ్రి నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక ఆధ్వర్యంలో ఆయన మృత దేహంపై పూలమాలవేసి నివాళులర్పించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమనర్సయ్య, కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు రవీందర్, కాంగ్రెస్ నాయకులు నక్క సారయ్య, గుంటుక శ్రీకాంత్, సతీష్, శ్రీనివాస్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లికి అవమానం

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండలంలోని వల్మీడీలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వేడుకల సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు పరాభవం కలిగింది. సీతారామచంద్రస్వామి ఆలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దర్శించుకున్న అనంతరం కళ్యాణ వేడుకలకు హాజరయ్యారు. ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశామని ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తెలిపారు. కళ్యాణ వేడుకలకు హాజరై మాజీ మంత్రికి ఆలయ ఈవో కల్యాణ మండపానికి ఎడమ వైపు గ్యాలరీ ఏర్పాటు చేయడంతో గ్యాలరీలోకి వెళ్లకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి అనుచరులతో కలిసి కల్యాణ వేదికకు ముందు ఖాళీ స్థలంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులకు అడ్డుగా కూర్చోవడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అనే చెరువులు కళ్యాణ వేదిక ముందు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి అడ్డుగా కూర్చున్న వారిని లేపేయాలని కోరడంతో పోలీసులు మాజీ మంత్రి ఎర్రబెల్లి అనుచరులను అక్కడి నుండి బలవంతంగా లేపివేశారు. కార్యకర్తలను పోలీసులు బలవంతంగా లేపుచుండడంతో గమనించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అక్కడి నుండి లేచి ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన గ్యాలరీలో కూర్చున్నారు. ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన గ్యాలరీలో కూర్చుంటే ఎలాంటి పరాభవం జరిగి ఉండేది కాదని పలువురు అభిప్రాయపడుచున్నారు.



కమనీయం... రమణీయం... సీతారాముల కళ్యాణం

- సందర్శకులతో కిక్కిరిసిన వల్మిడి ఆలయం
- కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని వల్మీడీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో చిలుపూరు, మల్లూరు, వలిగొండ ఆలయాల వేద పండితులు గోపికృష్ణచార్యులు, శశికాంత్ చార్యులు, కృష్ణమాచార్యులు సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణానికి ఆలయ ఈవో బాగం లక్ష్మి ప్రసన్న పట్టు వస్త్రాలను సమర్పించారు. అంతకు ముందు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీతో పాటు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని జనగామ డిసిపి సీతారామ్, వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య పర్యవేక్షించారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, శ్రావణ్, చెన్నకేశవులు, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్‌లు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాసూరి రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నీరటి చంద్రయ్య, జలగం కుమార్, ధారావత్ రాజేష్ నాయక్, లావుడియా భాస్కర్ నాయక్, ధరావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. వల్మిడిలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తిలకించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ పాల్గొన్నారు. వల్మీడీలో గల సీతారాముల కళ్యాణంలో బిజెపి జిల్లా నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి, దొంగరి మహేందర్, దుంపల సంపత్ పాల్గొన్నారు. పాలకుర్తి పార్టీమీది ఆంజనేయస్వామి ఆలయం, బమ్మెర శ్రీ కోదండ రామాలయం, విసునూరు రమా సత్యనారాయణ స్వామి ఆలయంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, గంగు రఘు శర్మ, బత్తిని సురేష్ పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : మండలంలోని మరో భద్రాద్రిగా పిలవబడే వల్మిడిలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోశ్రీరామనవమిని పురస్కరించుకొని బుధవారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి-రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసమే కళ్యాణం అని అన్నారు. వివిధ గ్రామాల నుండి భక్తులు, భజన బృందాలు సీతారాముల భజనలు, గీతా లాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాపాక సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లింగాలఘనపురం : మండల పరిధిలోని జిడికల్, నవాబుపేట గ్రామాలలో బుధవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి టిపిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జి సింగపురం ఇందిర కుమారుడు ఇమ్మాన్యూల్ రాజు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మూర్తి, మండలాధ్యక్షులు శివకుమార్,మండల ఇంచార్జి సదానందం,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, ఓబిసి మండలాధ్యక్షులు రమేష్,రాజు,అశోక్, నాగరాజు, యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండల కేంద్రంలోని రామాలయ ఆవరణ కళ్యాణ మండపంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని రాములోరి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రాములోరి కళ్యాణాన్ని చూసేందుకు భక్తులు తండో పతండాలుగా తరలివచ్చి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవంలో కుటుంబ సమేతంగా సందెల శ్రీధర్ కవిత, కొత్తపెల్లి రాజమౌళి రాణి దంపతులు హాజరయ్యారు. కళ్యాణం ఆలయ ప్రతినిధులు వడ్డేపల్లి లచ్చిరెడ్డి, అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీతా రామచంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చొక్కం మీనయ్య పస్మాకుల వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని దిగ్విజయం చేశారు.



కాంగ్రెస్ ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మే 13న జరిగే భువనగిరి పార్లమెంట్ ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ఎన్నికల ప్రచారం ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ గ్యారెంటీల గురించి గడప గడపకు ప్రచారం చేయడం, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథులుగా జనగాం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రావడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఆరుగ్యారెంటీ పథకాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మొదటి వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పండగ కనుకయ్య, మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు, ప్రధాన కార్యదర్శి శివ కుమార్, నరహరి, బిసి సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోషయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు జంపన్న, ప్రజాప్రతినిధులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు యాకూబ్, తక్కోళ్ల రవి, సుంకరి యాదగిరి, వీరన్న, దామెర లూక, జోసెఫ్, దానెల్, చేన్నూరి రామచంద్రం, సుధాకర్, ఎడ్ల నవీన్, సుంకరి అనిల్, యువజన కాంగ్రెస్‌లు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖుర్షీద్ పాషా

నవతెలంగాణ-జనగామ

సమాచార హక్కు చట్టంపై నేడు జనగామ జిల్లా కేంద్రం లోని హైదరాబాద్ రోడ్డు విజయా ఫంక్షన్ హాల్‌లోఉదయం 11గంటలకు నిర్వహించు ఆర్టీఐ సదస్సును విజయవంతం చేయాలని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాచార హక్కుచట్టం ప్రాధాన్యత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నించడం ద్వారానే,అర్హులకు ప్రభుత్వ పథకాలు అంద గలుగుతాయన్నారు. పారదర్శక పాలన జవాబుదారీ తనం ఆర్టీఐ చట్టంతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, చీఫ్ రిటైర్డ్ ఇంజనీర్ ఎంఏ.కరీం,హైకోర్టు అడ్వకేట్, ఆజాద్ హింద్ ఫౌజ్ జాతీయ అధ్యక్షులు ఎంఏ. ముజీబ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రజా ప్రతి నిధుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహనరావు, సీనియర్ అడ్వకేట్ సాదిక్ అలి, అనిల్ కుమార్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు మొహమ్మద్ గ్యాస్, పోతుగంటి సంపత్, చింతకింది వెంకటేశ్వర్లు, మొహమ్మద్ బాబు, కుదుదుల యాదగిరి హాజరు కానున్నట్లు తెలిపారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

శ్రీరామనవమి సందర్భంగా బుధవారం జనగామ పట్టణం కళ్లెంరోడ్‌లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో జనగామ పోపా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనగామ పోపా కమిటీ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, పోపా ఉపాధ్యక్షులు కాముని శ్రీనివాస్ బాబు, దోర్నాల కుమార్, అధికార ప్రతినిధి పిట్టల సతీష్, సహాయ కార్యదర్శిలు మదాసు ఎల్లయ్య, నల్ల ఆంజనేయులు,మాజీ పోపా అధ్యక్షులు మచ్చ బాలనరసయ్య,దోర్నాల రమేష్, మంగళంపల్లి జనార్దన్, మంగళంపెల్లి లక్ష్మి నారాయణ, బింగి యాదగిరి, మంతెన వీర నర్సయ్య, బిర్రు కమలాకర్, కాముని భారత్, చింతకింది వేణుమాధవ్, రాచర్ల వెంకటేష్, మంచికట్ల రాజేష్,చిరువేల రాజేందర్, బిర్రు చంద్రకాంత్, భోగ రవీందర్, పిట్టల విశ్వనాథం పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు

డాక్టర్ రాపోలు సత్యనారాయణ, ఫార్మసిస్ట్



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో బయటికి వెళ్ళకూడదు. ఒకవేళ తప్పనిసరి అయితే టోపీ, రుమాలు, గొడుగు లాంటివి ధరించాలి. బయటకు బయలుదేరే ముందు మంచినీరు త్రాగాలి. తరచూ మంచినీరు తాగుతూ ఉండాలి. ఉప్పు కలిపిన నిమ్మరసం, మజ్జిగ ఆరోగ్యానికి ఉపశమనం ఇస్తుంది. ఎండదెబ్బకు తలనొప్పి, తల తిరుగుట, ఫిట్స్, అపస్మారక స్థితి, తీవ్రమైన జ్వరం కలిగి ఉండుట వంటి లక్షణాలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ప్రథమ చికిత్సగా వడదెబ్బకు గురైన వారిని శీతల ప్రాంతానికి వెంటనే చేర్చాలి. వాహనాలు నడిపే డ్రైవర్లకు, కర్మాగారాల్లో పని చేసే కార్మికులకు వేడి దెబ్బ తలిగే ప్రమాదం కూడా ఉంది. శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చే వరకు తరచూ తడి గుడ్డతో శరీరాన్ని తోడవాలి. ఎండ దెబ్బకు గురైన వ్యక్తిలో మార్పు రాకుంటే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలి. తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఎండ వేడిమి నుండి ఉపశమనం పొంది ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుంది.

అక్రమంగా నిర్మించిన మెట్లను తొలగించాలి

స్టేషన్‌ఘనపూర్ : ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా నిబంధనలు అతిక్రమించి రోడ్లను ఆక్రమించునే తీరుగా నిర్మించుకున్న మెట్లను అధికారులు తొలగించాలని జిల్లా నాయకులు మోగుదుంపురం కిషోర్ కోరారు. మండలంలోని శివునిపల్లి గ్రామంలో స్థానిక గోలి రామలింగయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో కొందరు వ్యక్తులు రోడ్డు ఆక్రమించి ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పారదర్శకంగా చేపడతాం : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా చేపడతామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్, ఎలక్షన్ కమిషనర్లు సర్ఫరాజ్, లోకేష్ కుమార్‌లతో కలిసి పార్లమెంట్ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికలకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఓటర్కు అందే విధంగా పారదర్శకంగా చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల విధులలో నిమగ్నమైన అధికారుల నుండి వారి సిబ్బంది ఎషన్షియల్ ఓటర్ల కొరకు 12- డి ఫామ్ జారీచేసి పోస్టల్ బ్యాలెట్ కు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పోలింగ్ కవరేజీ నిర్వహించే పాత్రికేయులకు కూడా 12-డి ఫారం జారీ చేసి పోస్టల్ బ్యాలెట్స్ అందజేస్తామన్నారు. సి-విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం కొరకు కళాశాలల్లోనూ, మార్కెట్స్‌లోను, గ్రామాలలోని కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ కార్యాలయాల పరిధిలోను కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజు మాట్లాడుతూ సువిధ యాప్ అనుమతుల లో జాప్యం ఉండరాదని తెలియజేశారు. సోషల్ మీడియా పై అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్ ప్రక్రియ మొదలవుతున్నందున ఎన్నికల అధికారులు అవగాహనతో విధులను నిర్వహించాలన్నారు.

స్ట్రాంగ్ రూమ్, ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీలో జాగ్రత్తలు తీసుకోవాలని పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, జనగామ, ఘన్పూర్ స్టేషన్ ఆర్. డి .ఓ .లు కొమరయ్య ,వెంకన్న , కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, ఎన్నికల విభాగం తాసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com

స్తంభించిన ట్రాఫిక్ - పరిష్కరించిన పోలీసులు

నవతెలంగాణ-దంతాలపల్లి



ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొన్న ఘటన మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామ శివారులో సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం సూర్యాపేట నుంచి మంచిర్యాలకు వెళ్తున్న సిమెంట్ లోడు లారీ పంక్చర్ కావడంతో రిపేర్ చేస్తున్న క్రమంలో వెనుక నుంచి వస్తున్న మరో సిమెంట్ లోడ్ లారీ ఢీ కొట్టింది. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోగా స్పందించిన ఎస్సై కరుణాకర్ ఆదేశాల మేరకు దంతాలపల్లి పోలీస్ సిబ్బంది గణేష్ జెసిపి సహాయంతో రోడ్డుపై ఉన్న లారీలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సమస్యను పరిష్కరించారు.

బైరటిస్ తరలించే రెండు ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-గార్ల



బైరటిస్ రాళ్లను తరలించేందుకు సిద్ధంగా వున్న రెండు ట్రాక్టర్‌లను పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నగరం సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో సమీపంలోని బైరటిస్ గుట్ట నుండి తెల్ల రాళ్లను తరలించేందుకు వచ్చిన రెండు ట్రాక్టర్ల ను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. మరిపెడ, ఖమ్మంకు చెందిన రెండు ట్రాక్టర్లలో బైరటిస్‌ని అక్రమంగా తరలించేందుకు సిద్ధపడిన ఖమ్మంకు చెందిన వి.సిద్ధు,టి.రామకృష్ణ,టి.కృష్ణ, మరిపెడకు చెందిన బి.అనిల్‌లను అదుపులోకి తీసుకుని ఏఎస్సై రవీందర్ పిర్యాదు మేరకు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

దోపిడి దొంగల్లా దోచుకున్నారు

- నిర్బంధం నియంతృత్వాలకు తావులేదు
- ప్రజల్లో స్వేచ్ఛ సంతృప్తి వచ్చింది
- 19 సీఎం సభను జయప్రదం చేయండి
- అట్టహాసంగా బలరాం నాయక్ నామినేషన్
- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

నిర్బంధాలను ప్రయోగించి నియంతృత్వంగా వ్యవహరించి ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ప్రజా పాలన కోసం కాంగ్రెస్ గెలిపించిన ప్రజలకు స్వేచ్ఛాయిత వాతావరణంలో సంతృప్తికరంగా ప్రజాస్వామ్యతంగా జీవిస్తున్నామని నమ్మకం కలిగిందని మీ నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ చివరి వరకు నిలబెట్టుకుంటుందని ప్రభుత్వ సలహాదారు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి అన్నారు. 19నమహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ నామినేషన్ సందర్భంగా మహబూబాబాద్‌కు విచ్చేస్తున్న సీఎం ఏనుమల రేవంత్ రెడ్డి సభ వేదికలను ఏర్పాట్లను పరిశీలించడం కోసం మహబూబాబాద్‌కు విచ్చేసిన వేం నరేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తొమ్మిదిన్నర ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధినేతగా సోనియా గాంధీ ఆశీస్సులతో సీఎంగా ఎనమల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసీనులై నాలుగు నెలలు కావస్తుందని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సెంటిమెంట్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అడ్డగిడ్డంగా దోచుకున్నారని ఆర్థిక వనరులు సాగునీటి వనరులు ప్రాజెక్టులు భూములను కొల్లగొట్టి నియంతృత్వ నిర్బంధ ప్రభుత్వాన్ని కొనసాగించాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్యహితంగా ప్రజల్లోకి వెళ్ళగలుగుతున్నారని అన్నారు. ప్రధానంగా ఒక ఇంటిని నడిపించేది మహిళని ఆ మహిళకు ఆర్థిక వనరులు సమకూర్చినట్లయితే ఆ ఇల్లు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది అనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించిందని అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రతి ఇంటిలోని ఆడపడుచులకు ఎంతో ఉపయోగంగా ఉందని అన్నారు. తమ గృహ అవసరాల కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి తక్కువ ధరలు సరుకులు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణమూలంగా ఆర్టీసీ ఆక్యుపెన్సి రేటు 62 నుంచి 90 శాతానికి పెరిగిందని అన్నారు. నష్టాల బారిన బడి బస్సులు అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఆర్టీసీకి కొత్త బస్సులు వచ్చాయని లాభాల బాటలో ప్రయాణిస్తున్నాయని ప్రభుత్వం ప్రతినెల 200 కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లిస్తుందని అన్నారు . అలాగే 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకం పేద మధ్యతరగతి కుటుంబాలలో వెలుగులు విరజింతుందని అన్నారు. 19న బలరాం నాయక్ నామినేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ భూక్య మురళి నాయక్, డాక్టర్ తేజవతి రామచంద్రనాయక్, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్, పీసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళి నాయక్ దంపతుల ఘన స్వాగతం

శ్రీ సీతా రాముల కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి తెలంగాణ సీఎం ప్రధాన సలహాదారుడుగా నియామకమై మానుకోట మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మొట్టమొదటిసారిగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చేసిన సందర్భంగా బుధవారం మహబూబాబాద్ మండలం శనిగపురం క్రాస్ రోడ్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ దంపతులు పూలమాలతో శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నెల్లికుదురు నుంచి మహబూబాబాద్‌లోని సీతారాముల కల్యాణ మహెూత్సవం వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘన స్వాగతం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ స్టేడియంలో 19న నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. వేదిక నిర్వహణకు సంబంధించి పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఉమా దంపతులు మాజీ మంత్రి కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్, పీసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగం పై విస్తృత ప్రచారం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు ప్రాధాన్యతపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు, ఓటు వేయడం ఒక సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నవి. అందులో భాగంగా స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న ఆధ్వర్యంలో బుధవారం డోర్నకల్, మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రాంతాలైన మార్కెట్, రైల్వే స్టేషన్లో స్వీప్‌లో భాగంగా ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ పలు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ సాంస్కృతిక సారథులు రవీందర్ గౌడ్, బండ వెంకన్నతో పాటు, వారి బృందం, స్థానిక మహిళా సంఘం సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది, డిఆర్‌డిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మోడీ విధానాలను నిరసిస్తూ 138వ మేడేను జరపాలి

ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నవతెలంగాణ-బయ్యారం

మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 138వ మేడేను జరపాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సమావేశం సంఘం ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను హననం చేసే విధానాలకు చట్టబద్ధత ఏర్పరిచే నాలుగు లేబర్ కోడ్స్ ముందుకు తేవడం అందులో భాగంగానే 8 గంటల పనిదినం స్థానంలో 12 గంటల పనిదినం అమల్లోకి తేవాలని రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా 1948 కనీస వేతనాలు చట్టం ఆక్రాయిడ్ ఫార్ములాకు వ్యతిరేకంగా కనీస వేతనాలను రూపొందిస్తుందని అన్నారు. వేతనాల కోడ్‌ను అమలులోకి తేవడం ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవేశానికి చట్టబద్ధత కల్పించడం కార్మికులు జమచేసుకున్న పిఎఫ్ నిధులను షేర్ మార్కెట్‌లోకి మళ్లించడం దీనికి అనుగుణంగా పాత పెన్షన్ రద్దుచేసి నూతన పెన్షన్ విధానం ముందుకు తేవడం తదితర కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగానే నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం, నిరుద్యోగం పేదరికం వంటి సమస్యలతో పాటు ఎన్ఆర్‌సి, ఉమ్మడి పౌరస్మృతి, జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు, ఈశాన్య రాష్ట్రాల్లో ఘర్షణలకి సమస్యలను సృష్టించడం తదితర విధానాలను అవలంబిస్తుందని పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మేడేను జరపాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య, జి.అనురాధ, సహాయ కార్యదర్శి ఎండి. రాసుద్దిన్, పి. శివబాబు, రాష్ట్ర నాయకులు ఈ.రాజేందర్, మేకల రామన్న, ఎల్.విశ్వనాథం, ఏపూరి వీరభద్రం, ఎస్.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



వేం నరేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కురేళ్ళ సతీష్

నవతెలంగాణ-ఇనుగుర్తి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడుగా ఎన్నికైన ఉమ్మడి వరంగల్ మాజీ శాసనసభ సభ్యుడు మానుకోట వాసి వేం నరేందర్ రెడ్డి మొట్టమొదటిసారిగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చేసిన సందర్భంగా ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కురెళ్ళి సతీష్ నెల్లికుదురు క్రాస్ రోడ్ వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య యాదవ్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మహబూబాబాద్, డోర్నకల్, నర్సంపేట, ములుగు మహబూబాబాద్ జిల్లాలో ఉండగా ఇల్లందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నాయని తెలిపారు. ఇందులో ఆరు ఎస్టీ నియోజకవర్గాల కాగా ఒకటి జనరల్ అసెంబ్లీ స్థానంగా ఉండాలని తెలిపారు . పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు త్రాగునీరు నీడ వైద్య సదుపాయం కల్పించినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పట్టుగీతమైన పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.19 నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ఘట్టంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి అభ్యర్థితోపాటు కేవలం ఐదు మందిని మాత్రమే అనుమతించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఏఎస్‌పి చెన్నయ్య పాల్గొన్నారు.

ఐక్యతతోనే సంఘం అభివృద్ధి

- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

ఐక్యతతోనే కుల సంఘాలు అభివృద్ధిని సాధిస్తాయని ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక తర్వాత సంఘం సభ్యులు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌ను బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం మరిపెడ మున్సిపాలిటీ, మండలంలో శాలివాహనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కుమ్మర్ల సమస్యలపై వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. కుమ్మరి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. త్వరలో మీ సమస్యలకు పరిష్కారం చూపెడతామని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అలవాల వెంకన్న, జిల్లా న్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు అల్వాల శ్రీశైలం, మరిపెడ మండల గౌరవ సలహాదారులు ఘనపారపు మల్లయ్య, మరిపెడ మండల అధ్యక్షుడు అలవాల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి దుకుంట్ల వెంకన్న, కోశాధికారి పాలబిందెల సోమయ్య, ఉపాధ్యక్షుడు అలవాల సీతారాములు, బొమ్మనపల్లి నాగరాజు, కార్తికేయ బట్టల షాపు అసోసియేట్ అధ్యక్షుడు బొమ్మనపల్లి రమేష్, ఉపాధ్యక్షుడు కొలిచెల్మా సతీష్, కార్యదర్శులు గుమ్మడిదల లింగమూర్తి, అలవాల శ్రీనివాసరావు, అల్వాల యాదగిరి, అలవాల కృష్ణ, మండల నాయకులు రాచకొండ రామచంద్రయ్య, అలవాల చంద్రయ్య, అలువాల సైదులు, అలవాల యాకన్న, మలికంటి రాజు, అలవాల కృష్ణ, కుదురుపాక సురేందర్ అలవాల యాదగిరి, నాయకులు కుమ్మరి బాంధవులు, మండల సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నల్లరేగడి మట్టిని తరలింపును అరికట్టాలి...

మరిపెడ మున్సిపాలిటీ పట్టణం కేంద్రంలోని మాకుల చెరువు, నల్లచెరువు కుంటలో ఇటుక బట్టి వ్యాపారస్తులు అక్రమంగా మట్టి తరలిస్తున్నారని దానిని వెంటనే ఆపాలని కుమ్మరి సంఘం మరిపెడ మండల అధ్యక్షులు అలవాల ఉపేందర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా చెరువుకుంటలలో నల్ల రేగడి మట్టి లేకపోవడంతో కుమ్మరి కులస్తులకు కుండలు చేసుకోవడానికి మట్టి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. సారవంతమైన మెత్తటి మట్టిని ఇటుక బట్టీలకు తరలించి అక్రమ వ్యాపారానికి ఒడిగడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి కులస్తులకు జీవన ఆధారమైన చెరువుకుంటలను నాశనం చేస్తున్నారని దానిని ఆపకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.



ఘనంగా పిఏసిఎస్ ఛైర్మన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గార్ల

పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ జన్మదిన వేడుకలను బుధవారం దుర్గా ప్రసాద్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక విశ్వశాంతి పాఠశాలలో దుర్గా ప్రసాద్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. మండలంలోని చిన్న బంజార, బిఆర్ఎస్ తండాలో కాంగ్రెస్ నాయకులు బానోత్ రవి ఆధ్వర్యంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బట్టు నాగరాజు, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మి సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

టు వీలర్ బైక్ ఢీకొని వృద్ధురాలి మృతి

నవతెలంగాణ-దంతాలపల్లి

టువీలర్ ఎక్సెల్ వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన ఖమ్మం మమత ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గున్నేపల్లి గ్రామంలో బండారి భూలక్ష్మి (59) మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి ఉదయం 8 గంటల సమయంలో వెళుతున్న క్రమంలో బైక్ పై వస్తున్న అదే గ్రామానికి చెందిన రాగి సుధాకర్ ఢీకొట్టడంతో భూలక్ష్మికి తలకి తీవ్ర గాయాలు కావడంతో తొర్రూరు లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు, అక్కడి డాక్టర్ల నుంచి చికిత్స కాకపోవడంతో ఖమ్మం మమత ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం మధ్యాహ్నం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

నవతెలంగాణ-దంతాలపల్లి

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన ఘటన తూర్పు తండా గ్రామ శివారు మేఘ్యు తండాలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు... ఆరుకాలం కష్టపడి పండించిన వరి పంటను హార్వెస్టర్ మిషన్తో కోయడానికి అడ్డుగా ఉన్న తీగలను తొలగించబోయేన మాలోతు రమేష్ (35) విద్యుత్ షాక్‌కి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం కోసం తరలించినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

రాములోరి గుడికి 51 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఉగంపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ దంపతులు బర్తాపురం ఉదయమ్మ కొమురెల్లి తమ స్వగ్రామంలో నిర్మించి తలపెట్టిన రాములోరి గుడికి 51 వేల ఆర్థిక సాయం అందించారు. గ్రామస్తులు ఆలయ నిర్మాణానికి ముందుకురాగా ఎంపీటీసీ దంపతులు ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారు.

అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- హాజరైన ఎమ్మెల్యే రామ్‌చందర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ



శ్రీరామనవమి సందర్భంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం సీతారాముల కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఆయన సతీమణి, డాక్టర్ ప్రమీల, మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి పలువురు ప్రముఖుల పాల్గొన్నారు. కాగా వేదమంత్రాల సాక్షిగా ఆలయ పూజారులు కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి పాల్గొన్నారు. ఎడ్జెర్ల గ్రామంలో సీతారాముల కళ్యాణం మహెూత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భారతి-సుధీర్ రెడ్డి, నరొత్తమ రెడ్డీ, మాజీ సర్పంచ్ బానోతు రమేష్ నాయక్, భక్తులు వందలాదిగా వచ్చారు. మరిపెడ మండలంలోని ఎడ్జెర్ల, తండ ధర్మారం, ఉల్లేపల్లి, మరిపెడ, గుండెపూడి, చెల్లం చర్ల, రాంపురం, ఎల్లంపేట, నిలుకుర్తి, తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణం మహెూత్సవం సందర్భంగా భక్తులకు మహా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఎంపీపీ గూగులోతు అరుణ రాంబాబు, మాజీ సర్పంచ్ లక్ష్మీ లక్పతి, మాజీ సర్పంచ్ చిర్ర బోయిన ప్రభాకర్ యాదవ్, ప్రముఖ వ్యాపారవేత్త సిహెచ్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు. రామచరిత ఎంత విన్న ఎంతో రమణీయంగా ఉంటుందని, సీతారామచంద్రుల కల్యాణ క్రతువు గ్రామస్తులందరి సమక్షంలో అంగరంగ వైభవోపేతంగా జరగటం సంతోషంగా ఉందని ప్రముఖ వ్యాపార వేత్త తవిసి వీరభద్రం అన్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో సీతారామాలయంలో కల్యాణ క్రతువు కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం కన్నుల పండువగా జరిగింది. ఈ కల్యాణ క్రతువులో మాజీ సర్పంచ్ దంపతులు చిర్రబోయిన ప్రభాకర్ సునీత, తవిసి వీరభద్రం సుజాత దంపతులు కల్యాణ తంతు జరిపించారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త తవిసి వీరభద్రం సుజాత దంపతుల ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రముఖ న్యాయవాది పింగలి నాగేశ్వర్ రావు మంజుల దంపతులు, ఉప సర్పంచ్ గుండా సునీత వీరన్న, గ్రామ పెద్దలు మద్దోజు వెంకన్న, చలమల్ల శ్రీనివా స్ రెడ్డి, పెద్దబోయిన శ్రీను, అలువాల వెంకన్న, మోర వెంకన్నలు, రాచమల్ల సత్య నారాయణ, బొడ్డు వెంకన్న, మోర రమేష్, చిర్రబోయిన విజయ్, సోమ సత్యం, లక్ష్మీనారాయణ, భద్రయ్య, గోవర్ధన్, వంకాయలపాటి తిరుమలరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

గార్ల : మండలంలో శ్రీ రామనవమి వేడుకలు ఆయా గ్రామాలలో భక్తులు, గ్రామ పెద్దలు,పురప్రముఖుల ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటించి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని వృద్ధి అభ్యుదయాలను కాంక్షిస్తూ శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగవైభవంగా వైభవంగా నిర్వహించారు.కళ్యాణ మహెూత్సవం సందర్భంగా స్థానిక మెడికల్ షాపు యజమాని జితేందర్ అగర్వాల్ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, పినిరెడ్డిగూడెం, ముత్తితండా, చిన్న కిష్టాపురం, గార్ల తదితర గ్రామాలలో భక్తులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిపి బట్టు నాగరాజు పాల్గొన్నారు.

తొర్రూరు : తొర్రూరు పట్టణంలో పార్టీ మీద ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రామ నవమి సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తొర్రురు పట్టణ కేంద్రంలో కృష్ణ మందిరంలో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో, వేద పండితులు నిర్వహించిన సీతారాముల కల్యాణ మహెూత్సవాలను ఆమె సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కల్యాణోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చా సురేష్, ప్రధాన కార్యదర్శి బోనగిరి శంకర్, కోశాధికారి చిదిరాల శ్రీనివాస్, కిరాణా సంఘం అధ్యక్షులు వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శి వనమాల సురేష్, కోశాధికారి వనమాల ప్రకాష్, సలహా కమిటీ సభ్యులు తాటికొండ సదాశివరావు, హరి శంకర్, దారా నాగా శివప్రసాద్, దారం యుగంధర్, ఉప్పల నాగేశ్వరరావు, నూనె మోహన్ రావు, తోట శ్రీనివాస్, ఉమ్మడి రాంబాబు, పెరుమాండ్ల చక్రపాణి, సత్యనారాయణ,బోనగిరి వెంకన్న, రేగురి నర్సయ్య, దికొండ శ్రీనివాస్, పుర ప్రముఖులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండలంలోని చిట్యాల, ఉప్పెరగూడెం, గంట్లకుంట, పెద్ద వంగర గ్రామాల్లోని ఆలయాల్లో ఏర్పాటు చేసిన కల్యాణ మండపాల్లో సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి.. రాముల వారితో సీత మెడలో తాళి కట్టించారు. ఈ వేడుకలకు మాజీ సర్పంచులు జమున సమ్మయ్య, చింతల భాస్కర్, వేముల బుచ్చి రాములు, వేముల రఘు, వేముల వెంకన్న, దుంపల కుమార స్వామి, బైన మేనక నవీన్, వేముల సుమలత రాము, ఎండీ షర్ఫుద్దీన్, స్వామి, రాజు, వినోద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల పరిధిలోని గ్రామాల్లో రాములోరి కల్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వేడుకల్లో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు నాయక్ పాల్గొన్నారు.

గంగారాం : మండల కేంద్రంలోని పెద్దఎల్లపురం గ్రామంలో శ్రీ హనుమాన్ టెంపుల్‌లో శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారం మండల వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య పాల్గొన్నారు.

గూడూరు : మండలంలోని బోల్లపల్లి, నాయకపల్లి, తీగల వేణి, మదనపురం, అయోధ్య పురం, మట్టేవాడ, సీతానగరం, భూపతిపేట, వెంగంపేట, కొల్లాపురం, బుద్దుగొండ, దామరవంచ, గోవిందపురం, అప్పరాజుపల్లి, పలు గ్రామాలలో ఘనంగా సీతారాముల వారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. మట్టేవాడ గ్రామంలోని సీతారాముల కళ్యాణం మహెూత్సవంలో గ్రామంలోని ఆదివాసీలంతా ఘనంగా సీతారాముల కల్యాణ మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర బిజ్జా పొట్టయ్య, రేగా వెంకటేశ్వర్లు పటేల్, గ్రామ మాజీ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ రేగ సుజాత సాంబయ్య, గ్రామ పెద్దలు బిజ్జా నరసయ్య, తీగల సాగర్ రావు, ఆగబోయిన సమ్మయ్య, మేడ పాపయ్య, ముయ్యబోయిన వెంకన్న, మేడ వీరస్వామి, పూనెం భద్రయ్య, రేగా సాంబయ్య, లింగాల సునీల్, మహమ్మద్ జాఫర్, మక్కా వెంకన్న, మేడారపు శ్రీనివాస్, దొంతుజు భాస్కర్, ముత్తయ్య చారి, రేగ సురేందర్, వాసం వీరస్వామి, వట్టం శ్రీరాములు, పూనెం సుధాకర్, బిజ్జ నరసింహారావు, రేగా వజ్జయ్య, జలగం వెంకన్న, మయబోయిన వెంకన్న, ఎండి జాఫర్, ఎండి అనీఫ్‌లు పాల్గొన్నారు.

పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు విఫలం

సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ మహబూబాబాద్ అభ్యర్థి మేకల మురళి కృష్ణ

నవతెలంగాణ-మరిపెడ

బడుగు బలహీన వర్గాలను పరిరక్షిస్తూ సమసమాజ స్థాపన ఏర్పాటు అయ్యే వరకు తాము ప్రజల పక్షాన పోరాడుతామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఓటు బ్యాంకు రాజకీయాలకు తలొగ్గ కుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న తమకు అవకాశమివ్వాలని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ మహబూబాబాద్ అభ్యర్థి మేకల మురళి కృష్ణ కోరారు. బుధవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ 10 ఏళ్ల పాలనలో దేశవ్యాప్తంగా హిందుత్వ ఫాసిస్టు శక్తులు పెరిగిపోయాయని, దళితులపైన, ఆదివాసీలపైన, మహిళలపైన, మైనారిటీలపైన దారులు, హింస పెరిగాయన్నారు. ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనారిటీ మతాలకు వ్యతిరేకంగా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమైక్యతకు, లౌకిక, ప్రజాస్వామిక విధానాలకు తూట్లు పొడుస్తున్నారు. వామపక్ష తీవ్రవాదం, అర్బన్ నక్సలైట్లు వంటి ముద్రలతో మేథావులపై లౌకిక, ప్రజాస్వామిక వాదులపై, ఆలోచనా పరులపై పాశవిక నిర్బంధాన్ని అమలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగ వరంగా ఏర్పడిన సంస్థలను తన చెప్పు చేతల్లో పెట్టుకుని మోడీ ప్రభుత్వం చట్టసభలను నామమాత్రం చేస్తున్నదని, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రులను అరెస్ట్ చేయటం అప్రజాస్వామికమన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో గత పాలకుల నిరంకుశత్వంతో ప్రజలు విసిగి పోయారని, అక్కెరకు రాని పథకాలు పెట్టి ప్రజలను ఆర్థికంగా మరింత వెనక్కి నెట్టివేశారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి తెలంగాణ ప్రజల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేశారన్నారు. ప్రాజెక్టులు, రీడిజైన్ల పేరుతు లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. ప్రజల పక్షానా తామెప్పటికి పోరాడతామని, మానుకోట పార్లమెంట్ సెగ్మెంట్ పరిధి సుమారు 40 రకాల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని వాటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే మోదీ బయ్యారం కర్మాగారాన్ని ప్రారంభించటం లేదన్నారు. అటవీ చట్టాలు, పీసా చట్టాలు సవరించి వాటిని కార్పొరేట్ కంపెనీలకు అనువుగా మార్చే కుట్ర జరుగుతుందని, ప్రజలు గుర్తించి ఓటుతో తమ చైతన్యాన్ని వ్యక్త పర్చాలన్నారు. సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రజలపై జరుగుతున్న అన్ని రకాల దోపిడీ, అణిచివేతలకు నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి హలావత్ వెంకన్న, జడ సత్యనారాయణ, తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్య, సామ పాపయ్య, దంతాలపల్లి ఎస్టీ ఎల్సీ చిర్ర యాకయ్య, భిక్షం, సీహెచ్ కమలాకర్, రవీందర్, రవి పాల్గొన్నారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు : సీఐ దగ్గు మల్లేష్ యాదవ్



నవతెలంగాణ-టేకుమట్ల

పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఎస్ఐ గోగికారి ప్రసాద్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్, సెంట్రల్ ఫోర్స్ బలగాలతో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వ్యక్తులను గుర్తిం చాలని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్టీల పేరుతో అల్లర్లు సృష్టిస్తే శిక్షలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యతిరేక సమాచారాన్ని, ఇతరులను ఇబ్బందికి గురి చేసేలా సమాచారాన్ని పోస్ట్ చేస్తే చర్యలు తప్పవన్నారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎండి ఇంతియాజుద్దీన్, స్థానిక పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్, సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ- గోవిందరావుపేట



సీతారాముల కళ్యాణం మండల వ్యాప్తంగా బుధవారం గ్రామ గ్రామాన కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కోదండ రామాలయంతో పాటు పస్రా, చల్వాయి దుంపల్లి గూడెంతో పాటు ప్రతి గ్రామంలో కూడా రామాలయం, ఆంజనేయ స్వామి ఆలయాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా వేదికగా స్థానికంగా బ్యానర్ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాలలో సాయంత్రం శ్రీరాముని విగ్రహాలను ఊరేగింపుగా తరలించారు.

పారదర్శకంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్లు
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





నవతెలంగాణ - ములుగు

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తిపారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం ఆయన ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ..... పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చన్నారు. ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంత వరకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయి నిఘాలో జరగాలని, ప్రతిరోజు నివేదికలు సమర్పించాలన్నారు. ప్రతి రోజూ దాఖలైన నామినేషన్ అభ్యర్థుల అఫిడవిట్‌లు పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, ఎలెక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వనం వీడి జనంలోకి రావాలి

- జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న అజ్ఞాత మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోలీస్‌ల ఎదట లొంగిపోవాలని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. కొంతమంది మావోయిస్టు అగ్ర నాయకులు కాలం చెల్లిన సిద్ధాంతాలతో సామాన్య ప్రజల జీవితానికి విఘాతం కల్పిస్తున్నారని అన్నారు. ఆదివాసులను చంపుతూ, మందు పాతరాలు పేల్చుతూ, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తునారనీ అన్నారు. ములుగు జిల్లా నుండి అజ్ఞాతంలో సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న నాయకులు, సభ్యులు పోలీస్‌ల ఎదుట లొంగిపోవాలని, వారిపై ఉన్న నగదు రివార్డు, జీవనోపాధి కోసం, పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ద్వారా కృషిచేస్తామని అన్నారు. లొంగి పోవాలనుకునే మావో యిస్టులు వారి బంధువులు ఎస్పీ(8712670100), ఓఎస్‌డి (8712670101), ఏటూర్‌నాగారం ఏఎస్‌పి(8712670104), డీఎస్పీ (8712670103), సీఐ (8712670112), ఎస్సై(8712670085)ని సంప్రదించాలని సూచించారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లాపై

ఐజీ రంగనాథ్ నజర్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్‌శాఖలో జరుగుతున్న సంఘటనలపై మల్టీ జోన్-1 ఐజీ రంగనాథ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. పోలీసుల పనితీరుపై వస్తున్న ఆరోపణలు ఆయన దష్టికి వచ్చిన వెంటనే స్పందిస్తూ బాధ్యులపై శాఖాపరమైన చర్యలకు ఆదేశిస్తున్నారు. ఇటీవల మొగుళ్లపల్లిలో ఓ రౌడి షీటర్ జన్మదిన వేడు కలు ఠాణాలో జరుపగా వెంటనే స్పందించి సంబంధిత ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. సదరు ఎస్సైని ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. తాజాగా సోమవారం మహాదేవపూర్‌లో జరిగిన ఘటనపై స్పందించి సంబంధిత ఎస్సై ప్రసాద్‌ను వీఆర్‌కు బదిలీ చేయగా, హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో మరో 7గురు ఒక హెడ్ కానిస్టేబుల్, ఆరుగురు సిబ్బందిపై బదిలీ వేటు వేశారు. దీంతో జిల్లాలో పని చేస్తున్న పోలీస్ ధికారులు, సిబ్బందిలో అలజడి మొదలైంది. ఐజీ తీసుకుంటున్న శాఖ పరమైన చర్యలతో జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని కొయ్యూర్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో బుధవారం విస్తతంగా వాహనాల తనిఖీ చేప ట్టారు. నాగులమ్మ మూలమలుపు వద్ద వాహనాలు అపి డ్రైవింగ్, ఇతర పత్రాలను పరిశీలించారు. అనుమానితులను విచారించి వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత... ఒకరిపై కేసు

నవతెలంగాణ-చిట్యాల

కిరాణం షాప్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు సదరు వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రవణ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఎలక్షన్ టీం(ఫ్లయింగ్ స్క్వాడ్ టీం) సభ్యులు జి సురేష్, టేకుమట్ల ఎంపీఓ కె రమేష్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం అశోక్, వీడియో గ్రాఫర్ సభ్యుల బందం బుధవారం చిట్యాల మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో పెట్రోలింగ్ చేపట్టారు. ఈక్రమంలో గోపాలపురం గ్రామంలోని ఏరుకుంట రఘుకు చెందిన కిరణా షాప్‌లో తనిఖీ చేశారు. 83 బీర్ బాటిల్స్ అక్రమంగా అమ్ముతుండగా పట్టుకుని ఏరుకొండ రఘుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మద్యం విలువ సుంమారు రూ.12,450 ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన గీతా కార్మికుడు బోడిగే కొమురయ్య(50) ప్రమాదవశాత్తు మంగళవారం రాత్రి తాటి చెట్టు పైనుండి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు గమనించి వరంగల్ ఎంజిఎంకు చికిత్స నిమిత్తం తరలించినట్టు స్థానికులు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడికి షోకాజ్ నోటీస్

నవతెలంగాణ-మహాదేవపూర్

పోలిస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకుడు డ్యాన్స్ చేసిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని వారం రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి జెడ్పీటీసీ భర్త గుడాల శ్రీనివాస్ కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఈ ఘటనపై ఇంతకుముందు పోలిస్ శాఖ స్టేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. జెడ్పీటీసీ గుడాల అరుణ భర్త డాన్స్ చేయడం పై వివరణ ఇస్తూ యోగాలో భాగంగా ఆరోగ్యంగా జీవించడానికి మానసికోల్లాసానికి డ్యాన్స్ చేశానని, అధికార పార్టీ నాయకుడిగా కాదని పేర్కొనడం గమనార్హం.

కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

- పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు







నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా 12 మండలాల్లోని పలు ఆలయాల్లో రాములవారి కళ్యాణం బుధవారం వైభవంగా జరిగింది. ముందుగా.. సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయల ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చి మాంగళ్యధారణ చేయించారు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలో జరిగిన పలు ఆలయాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, పద్మ దంపతులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని రామాలయం హనుమాన్ దేవాలయం 1000క్వార్టర్స్ లో ఆయా ఆలయ కమిటీల నిర్వాహకులు ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూ జలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉం డాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ ముంజాల రవీం దర్‌గౌడ్ నిర్మల దంపతులు, చల్లా రేణుక, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్, నాయకులు బుర్ర కొమురయ్య, దేవేందర్, సాంబ మూర్తి, ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గండ్ర దంపతుల పూజలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి జ్యోతి దంపతులు పాల్గొని పూజలు చేసి సీతా రాముల కళ్యాణం నిర్వహించారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రత్యేక పూజలు



జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాల యంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్స వానికి భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ ముంజంపల్లి మురళి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ సారయ్య, నాయకులు బీబీ చారి, మచ్చ భద్రయ్య, మోహనా చారి, కిషన్, ప్రశాంత్ కంచు రాజేందర్ ఉన్నారు.

సుభిక్షంగా ఉండాలి : మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షిం చారు. కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ స్వామి దేవాలయం ప్రాంగణ ఆవరణలో ధన్వాడ గ్రామ ప్రజల అధ్వర్యంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్ని పట్టు వస్త్రాలు, తలంబ్రాల బియ్యం సమర్పించారు.

ఎమ్మెల్యే గండ్ర దంపతుల పూజలు



నవతెలంగాణ-గణపురం

మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే సొంత గ్రామమైన బుద్దారంలో అంగరంగ వైభవం గా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జెడ్పీటీసీ గండ్ర పద్మ దంపతులు హాజరై దేవా లయంలో పూజలు చేశారు. గణపురం మండల కేం ద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయం లో చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌గౌడ్, ధర్మరావుపేట గ్రామంలో ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం జరిపారు. గణపురం పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

హాజరైన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ



మండల కేంద్రంలోని రావులపల్లి గ్రామంలోని పట్టాభి సీతారామాలయంతో పాటు రేగొండ మం డలం రూపిరెడ్డిపల్లి శ్రీ సీతా రామాంజనేయ ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు కన్నుల పండువగా జరిగాయ. అనంతరం అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి సీతా రాముల కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్లు గన్రెడ్డి లింగారెడ్డి, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు సుమలత బిక్షపతి, శ్రీధర్ గౌడ్, మాజీ సర్పంచులు ఏడునుతుల నిశిధర్ రెడ్డి, బండారి కవిత దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు పెండల రాజు, అన్నారపు బుచ్చిరెడ్డి, వంగ రాజయ్య, తక్కలపల్లి క్రాంతి మేకల రాజు, తదితరులు పాల్గొన్నారు.

సాంబయ్య కుటుంబానికి సీఐ పరామర్శ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మావోయిస్టులు వనం వీడి జనంలోకి రావాలని పస్రా పోలిస్‌స్టేషన్ సీఐ శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో మావోయిస్టు నాయకుడు కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ అలియాస్ గోపన్న కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేసారు. సాంబయ్య తండ్రి, భార్య బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలిస్తే ప్రభుత్వం తరపున అనారోగ్యంగా ఉన్న వారికీ చికిత్స చేయిస్తామని, ఉపాధి కల్పిస్తామని అన్నారు. కొయ్యడ సాంబయ్య లొంగిపోయేట్టు కుటుంబ సభ్యులు సహకరించాలని అన్నారు. అనంతరం ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ.. ములుగు జిల్లా నుండి అజ్ఞాతంలో సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న నాయకులు, సభ్యులు లొంగిపోవాలన్నారు. పోలిస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

- ఏటూరునాగారం ఏఎస్పీ గీతే మహేష్ బాబసాహెబ్



నవతెలంగాణ-వెంకటాపురం

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు భరోసాగా పోలీసు శాఖ అండగా ఉంటుందని, ఏజన్సీ ప్రజలు నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఏటూరునాగారం ఏఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్ అన్నారు. బుధవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం ఆలుబాకలో పోలీసులు,సీఆర్పీఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. యువత మావోయిస్టులకు సహకరించొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ బండారి కుమార్, వెంకటాపురం, వాజేడు ఎస్సైలు ఆర్ అశోక్, కొప్పుల తిరుపతిరావు, వెంకటేశ్వరరావు, సీఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడు మృతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామ అభ్యుదయ కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పన్నాల వెంకటరెడ్డి వడ గాల్పుల తీవ్రతకు మంగళవారం రాత్రి మతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. వెంకట్‌రెడ్డి కంకర లోడ్ లారీని దిగుమతి చేసి ఇంటికి వెళ్లి సేద తీరుతున్న క్రమంలో సొమ్మసిల్లుతుండగా ఆస్పత్రికి తీసుకువెళ్లే లోపే మతి చెందినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి పెద్ద దిక్కు వెంకటరెడ్డి మృతితో కుటుంబం వీధిన పడిందని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

ఘనంగా రాములోరి కళ్యాణం

పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర యువనాకుడు సాంబారి సాయి

నవతెలంగాణ-రేగొండ

రేగొండ, గోరికొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర యవనాయకుడు సాంబారి సాయికుమార్ పాల్గొన్నారు. రేగొండ, గోరికొత్తపల్లి మండల పరిధిలోని రావులపల్లి, తిరుమలగిరి, గోరికొత్తపల్లి, రూపిరెడ్డిపల్లి గ్రామంలో సీతారామచంద్ర స్వామి దేవాలయాలలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాంబారి సాయికుమార్ పాల్గొని పూజలు చేశారు. ఎంపీటీసీ హమీద్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రగుసాల తిరుపతి, గోరి కొత్తపల్లి మండల యూత్ అధ్యక్షుడు పకిడే కిరణ్, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షుడు నేరెళ్ల బిక్షపతి, గండ్ర యువసేన నియోజకవర్గ ఉపాధ్యక్షులు నిమ్మల శంకర్, గండ్ర యువసేన గోరి కొత్తపల్లి మండల అధ్యక్షుడు సుదనబోయిన సుమన్, మాజీ వార్డు సభ్యులు భట్టు శ్రీనివాస్,సీనియర్ నాయకులు నరెడ్ల కుమారస్వామి, గ్రామ యూత్ నాయకులు కోటి, కుమార్‌స్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా అలివేలుమంగ కళ్యాణం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని మందరగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వెంకటేశ్వర స్వామి అలివేలుమంగ కళ్యాణం అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. అనేక గ్రామాలతో పాటు కాటారం, మహా ముత్తారం, పలిమెల, మహారాష్ట్రలోని సరిహద్దు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మురికి సమ్మయ్య దంపతులు ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం పూజారులు నవీన్, శశాంక్‌శర్మ ఆధ్వర్యంల నిర్వహించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీకి చెందిన ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, మాజీ చైర్మన్లు, దాతలు పాల్గొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీఐ రాజేష్‌రావు, ఎస్ఐ చక్రపాణి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం దాతలు సందర్శకులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.

రూ.2.50లక్షల వెండి బహూకరణ

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని వేంకటేశ్వర స్వామి,అమ్మవార్ల ఆలయానికి రూ.2.50 లక్షల విలువైన వెండి ఆభరణాలను వోల్లాల నవ్య సత్యనారాయణ దపతులు బహుకరించారు. అలాగే వేంకటేశ్వర ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రంలో మహాఅన్నదానం



నవతెలంగాణ- ములుగు

ములుగు పరిధి మారుతీనగర్‌లోని శ్రీ సీతారామాంజ నేయస్వామి(శ్రీక్షేత్రం) ఆలయంలో అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో బుధవారాం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పొడిచేటి శేషాచార్యులు సీతారాముల కళ్యాణ తంతు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అయోధ్యలో 500 ఏళ్లనాటి కళ సాకారం చేసుకొని భవ్య రామమందిర నిర్మాణం పూర్తి చేసుకొని మొదటి సారి నవమి వేడుకలను నిర్వహించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శ్రీ క్షేత్రంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పలువురు దాతలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 200 మంది స్వచ్ఛందంగా రాములవారి కళ్యాణ మహోత్సవ సేవలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, వారందరికీ ఆలయ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సాయంత్రం సీతారాముల ఉత్సవ విగ్రహాలను ములుగు పురవీధులగుండా ఊరేగించారు. కటుకు అరుణ రాంచందర్‌రావు, బోల్ల స్వప్నిక అనిల్‌కుమార్ దంపతులు ప్రధాన తంతులో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్, తోట తిరుపతి, కొత్తపల్లి బాబురావు, సలుపాల శ్రీనివాస్, కాపిడి సంపత్, సతీష్, సాగర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు
సాయిలుగౌడ్ మృతి

ఎమ్మెల్సీ సిరికొండతోపాటు పలు పార్టీల నేతల సంతాపం

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పనిచేసి అం దరి నోటా సాయిలు తాత, బాపు అని పిలిపించుకున్న బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ముక్కెర సాయిలుగౌడ్(85) మం గళవారం రాత్రి మృతిచెందారు. ఆయన కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా ఇక్కడ ప్రజలను ఉద్యమం వైపు మళ్లించడంలో తన వంతు కషి చేశారు. తొలి ఉద్యమ సమయంలో జైలు జీవితాన్ని కూడా గడిపారు. కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి కేసీఆర్ ఆధ్వర్యంలో మండలంలో పార్టీ అభివద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయ కులు పుర ప్రముఖులు జర్నలిస్టులు నివాళులర్పించి సంతా పం తెలిపారు. సాయిలు మృతి విషయం తెలుసుకున్న తెలం గాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరై నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్‌గౌడ్, టౌన్ అధ్యక్షు డు గుర్రం తిరుపతిగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన సిరిపెల్లి సుధాకర్ ఉద్యమ ప్రస్థానం

పోలిస్-మావోయిస్టు ఎదురుకాల్పుల్లో

సిరిపల్లి సుధాకర్ మృతి



నవతెలంగాణ-చిట్యాల

పీపుల్స్ వార్ పార్టీకి ఆకర్షితుడై భూస్వామ్య పెత్తందా రులకు వ్యతిరేఖంగా నమ్మిన సిద్దాంతాలతో పోరుబాట పట్టిన మావోయిస్టు సిరిపెల్లి సుధాకర్(40) అలియాస్ శంకర్ రావు మావోయిస్టులకు పోలీసులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మృ తిచెందాడు. దీంతో సుధాకర్ ఉద్యమ ప్రస్తానం ముగిసింది. మంగళవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా బస్తార్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన బారీ ఎన్కౌంటర్‌లో ఆయన మృతిచెందాడు. సుధాకర్ మావోయిస్టు పార్టీలో కీలక నేతగా దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తు అంచలంచెలుగా ఎదిగి నిజామాబాద్ ఏరియా దళ కమిటీ సభ్యుడిగా ఛత్తీస్గడ్ దండకారణ్య జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. దీంతో చిట్యాల మండలంలో విషాదచా యలు అలుముకున్నాయి. ఆయన మృతి విషయం తెలుసు కున్న తల్లి రాజపోచమ్మ, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కాగా గతంలో ముసలిదాన్ని అయిపో యాను నిన్ను చూడాలని ఉందంటూ మావోయిస్టు సుధాకర్ తల్లి రాజ పోచమ్మ వేడుకుంది. కాగా ఆమె కుటుంబం పేదరికంలో మగ్గుతుంటే ఎన్నోసార్లు పోలీసుల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. తల్లి రాజపోచమ్మ మాట విని సుధాకర్ జన జీవన స్రవంతిలో కలిసిపోయి ఉంటే ఈరోజు పరిస్థితి దాపురించేది కాదని తల్లి బోరున విలపించినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా ఎన్కౌంటర్‌లో సుధాకర్ భార్య సైతం మృతి చెందినట్లు సమాచారం. ఆయన భార్య అదిలాబాద్ జిల్లాకు చెందిన దా సర్వర్ సుమన అలియాస్ రజిత దళ సభ్యురాలుగా పని చేసినట్లు తెలిసింది. ఆమె మృతిని పోలీసులు ఇంకా నిర్ధారణ చేయలేదు.

చల్లగరిగ నుంచి ముగ్గురు మావోయిస్టులు

చల్లగరిగ గ్రామం నుంచి ముగ్గురు మావోయిస్టులు ఉన్నారు. అందులో ఒకటి సుధాకర్ కాగా 1996 లో భూపా లపల్లి ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో కలికోట శంకర్ మృతి చెందాడు. ఐదేళ్ల కిందట మరో మావోయిస్టు రౌతు విజేందర్ మృతి చెందాడు. దీంతో ఉద్యమ ప్రస్థానం ముగిసింది. పార్లమెంటు ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో భారీ ఎన్కౌంటర్ జరగడం 29 మంది మావోయిస్టులు మతి చెందడం చర్చాంశానియ మైంది. ఐదేండ్లుగా ఎలాంటి అలజడులు లేకుండా మండలం ప్రశాంతంగా ఉంది. ఈ ఎన్కౌంటర్ తో మండలం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎప్పుడు ఏం జరుగుతుందో అనే కోణంలో చర్చించుకుంటున్నారు .

వైభవోపేతంగా సీతారాముల కళ్యాణం

పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన మంత్రి

నవతెలంగాణ-మహదేవపూర్

సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మంత్రి శ్రీధర్ బాబు సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అలాగే కాటారం మండల కేంద్రమైన గారెపల్లి, కాటారం, బొప్పారం, చింతకాని తదితర గ్రామాల్లో ఆయా దేవతామూర్తుల ఆలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకలలో పుస్తేమట్టెలు, తలంబ్రాలను మద్ది నవీన్, పులి అశోక్ దంపతులు సమర్పించారు. చీర్ల రమా రమేష్ రెడ్డి దంపతులు అన్నదానం చేశారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ చీర్ల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, మల్లయ్య, కృష్ణమోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సూరారం గ్రామంలో ...

సూరారం గ్రామంలో సీతారాముల కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. గ్రామంలోని శివకేశవ ఆలయంలో గ్రామస్తుల సహకారంతో హనుమాన్ భక్తులు కళ్యాణం జరిపించారు. గ్రామంలోని చల్ల శ్రీనివాస్ గురుస్వామి అమ్మవారికి తాళిబొట్టు సమర్పించగా, నలుమాసుల అంజలి నాగేందర్ దంపతులు తలంబ్రాలు తీసుకొచ్చారు. స్వామి వారి కళ్యాణాన్ని అర్చకులు పనకంటి దిలీప్ శర్మ, ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ జరిపించారు. ఎస్ఎస్‌వి ఎం కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్, వ్యాపారస్తుడు నాగుల రవి అన్నదానం చేశారు. దారం చంద్రమౌళి, బండం రమేష్, చల్ల రాజిరెడ్డి, ఓడేటి రాజిరెడ్డి, నలుమాసుల శివ, నలుమాసుల నగేష్, అద్దరి శ్రీనివాస్, ఎనగంటి రాములు, సూరం తిరుపతి, చల్ల శ్రీనివాస్, చల్ల రవి, నాగుల రవి, గామహాదేవపూర్, అన్నారం, ఎలికేశ్వరం, అంబటిపల్లి గ్రామాల్లో గ్రామస్తులు పాల్గొన్నారు.

కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం శ్రీ రామాలయంలో బుధవారం శ్రీ రామాలయం అర్చకులు ఆరుట్ల రామాచార్యులు ఆధ్వర్యంలో దేవస్థాన అర్చక స్వాములు, వేద పండితులు, కళ్యాణ యాగ్నికుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానము నుండి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం దాతలకు, కళ్యాణదాతలకు, అతిథులకు అర్చకులు, వేద పండితులు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థాన అన్నదాన సత్రంలో టీఎస్ ఎండిసిపిఓ తారకనాథ్ రెడ్డి సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నీల్వాయి గ్రామస్తులు మధు, సుమలత దంపతులు వడపప్పు, పానకం వితరణ జరిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సై భవాని సేన్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మంగపేట : మండలంలోని కమలాపురం, బోరు నర్సాపురం, కొత్తపేట రామాలయాలతో పాటు రాజుపేటలోని వేణుగోపాల స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించారు. ఆలయాల వద్ద చలువ పందిళ్ళు వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉత్సవ మూర్తులను ఊరేగించారు.















ఏటూరునాగారం ఐటిడిఏ : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం బుధవారం వైభవంగా జరిగింది. వేద పండితులు ముక్కామల వెంకట్ నారాయణ శర్మ మణికంఠ శర్మ, నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం జరిపించారు. స్థానిక ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆంజనేయ స్వాములు రామాలయం కమిటీ తదితరులు పాల్గొన్నారు.

రాములోరి సేవలో జిఎం దంపతులు

కోల్‌బెల్ట్ : శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి జానకి శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదంగా పులిహోర, బెల్లం పానకం పంపిణీ చేశారు. కారల్ మార్క్స్ కాలనీ శ్రీ చతుర్రూప అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విష్ణు శాస్త్రి, శివ శాస్త్రి అర్చకుల ఆధ్వర్యంలో భాగవతం వాణి వీరస్వామి, ఆరో వార్డు కౌన్సిలర్ మాదాసు మౌనిక శ్రీనివాస్ (కరాటే) దంపతులు కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు లట్ట రాజబాబు, మాజీ అధ్యక్షులు బండారు రమేష్, కమిటీ మెంబెర్స్ రత్నం శివారెడ్డి, బండం పద్మారెడ్డి, లక్ష్మీనారాయణ, ఎడ్ల హరీష్, కుమార్, బ్రహ్మాం, నర్సింగ్, రవి , తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదాన కార్యక్రమాలు


తాడ్వాయి : మండలంలోని వివిధ గ్రామాల్లో కాటాపూర్, గంగారం, దామెరవాయి, తాడ్వాయి, మేడారం, నార్లాపూర్, బీరెల్లి, లింగాల గ్రామాలలో రాములూరి కళ్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు. కాటాపూర్, నార్లాపూర్, మేడారం కొన్ని గ్రామాల్లో రాములూరి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేడుకలను తిలకించేందుకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కాటాపూర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు చక్రవర్తుల శ్రీనివాస్ తండ్రి రాధా కృష్ణ జ్ఞాపకార్థం మహా అన్నదానం చేశారు. కాటాపూర్ రామాలయం వ్యవస్థాపక అధ్యక్షులు పులి పెద్ద నరసయ్య గౌడ్, రామాలయం చైర్మన్ ఇందారపు లాలయ్య, పులి నర్సయ్య గౌడ్,దాత సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ సిరికొండ పూజలు

గణపురం : గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవాలయంలో జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ తొలి స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి హాజరై పూజలు చేశారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ దుర్వాసుల చార్యులు, శ్రీనివాసాచార్యులు, వేణుగోపాలా చార్యులు ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ స్వాగతం పలికారు.

చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో చిట్యాల భజన మండలి ఆధ్వర్యంలో సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయంలో స్థానిక ఎస్సై దంపతులు శ్రావణ్ కుమార్ సుస్మిత, గుమ్మడి సత్యనారాయణ శ్రీదేవి దంపతులు పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com

శాయంపేటలో కోతుల బెడదతో ప్రజల ఇబ్బందులు

- వృద్ధులు, చిన్నారులను గాయపరుస్తున్న కోతులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలో కోతులు, కుక్కలు వీరవిహారం చేస్తున్నాయి. వాటి నియంత్రణ లేకపోవడంతో కోతుల, కుక్కల బెడద ఎక్కువగా ఉంది. కోతుల నివారణకు గత ప్రభుత్వం మంకీ ఫుడ్ కోర్ట్ నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎక్కడ కూడా అమలుకు నోచుకోలేదు. కోతులకు ఆహారం దొరకకపోవడంతో ఇండ్లలోకి చొరబడి తినుబండారాలను ఎత్తుకెళ్తున్నాయి. రోడ్లపై పండ్లు, ఆహార పదార్థాలను తీసుకొని వెళ్లే వారి వెంటపడి వాటిని గుంజుకుంటూ వారిని కరుస్తున్నాయి. కుక్కలు రోడ్లపై గుంపులు గుంపులుగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా, ప్రమాదాల బారిన పడుతున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు పంపిణీ చేస్తుండగా, శాయంపేట పిహెచ్సిలో మార్చి నెలలో కోతుల బారిన పడి గాయపడిన 32 మంది బాధితులకు, కుక్కల దాడిలో గాయపడిన 25 మంది బాధితులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ లు ఇచ్చినట్లు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ తెలిపారు. శాయంపేట గ్రామంలోని ప్రజలకు అత్యధికంగా ఏఆర్ వీ వ్యాక్సిన్లు



ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కోతులు, కుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం







నవతెలంగాణ-హనుమకొండ

శ్రీ రామ నవమి సందర్భంగా టేకులగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి మాజీ డీసీసీబీ చైర్మన్ జంగా సుజాత రాఘవరెడ్డి దంపతులు హాజరయ్యారు.అశేషంగా హాజరైన భక్తుల మధ్య కూర్చొని శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులారా తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ జంగా రాఘవ రెడ్డి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

ఆత్మకూరు : శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆత్మకూరు మండలంలోని పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను బుధవారం నిర్వాహకులు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆవరణలో పూజారులు ఆరుట్ల మాధవ మూర్తి కేశవమూర్తి సీతారాములకు కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, పీసీసీ సభ్యులు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలు హాజరై సీతారాముల కళ్యాణ వేడుకల్లో పలు ఆలయాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కాంగ్రెస్ మం డల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు ఆత్మ కూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ పరికరాల వాసు, రేవూరి జయపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తనుగుల సందీప్, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, ముద్దం కష్ణ, భయ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే యావత్ భక్తజనానికి శ్రీరామనవమి ప ర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, ఆలయ చైర్మన్ రఘుచందర్ , డైరెక్టర్లు, ఎల్‌బిసి ప్రభాకర్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు , కంటెస్టెడ్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జక్కుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాలనీలో....

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 వ డివిజన్ లోని ఆర్టీసీ కాలనీలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణంలో కాలనీ ప్రెసిడెంట్ భూక్య విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, రమేష్ (వి ఎం సి కాలేజీ) ,లక్ష్మీ నరసింహారావు, దేవేందర్, శ్రీనాథరావు ,రుద్రోజు మనింద్రనాథ్, విజయ్, పవన్ కుమార్, మల్లారెడ్డి తోపాటు కాలనీవాసులు కూడా పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శ్రీరామన వమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహిం చారు. మండల కేంద్రం వేలేరులోని రుద్ర రామేశ్వరాలయంలో పూజారులు సత్య నారాయణ శర్మ, వినయ్ శర్మ, పరమేశ్వర శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షులు గౌరిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరిపారు. కళ్యాణ మహోత్సవానికి వెలుమజాల లింగారెడ్డి - అరుణ, ఎన్ వెంకటయ్య దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఎంపీటీసీ ఇట్టబోయిన సంధ్యా-భూపతిరాజు దంపతులు కిరీట ధారణ చేశారు. అనంతరం మహాఅన్నధానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ దండరామిరెడ్డి, కాయిత మాధవరెడ్డి, మాడిశెట్టి సంపత్ కుమార్, కత్తి సంపత్, పిన్నింటి తిరుపతిరెడ్డి తదితరులు భక్తులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : హనుమకొండలోని రాంనగర్ లోని భువనేశ్వర్ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మోత్కూరి మాట్లాడుతూ సీతారాముల కల్యాణాన్ని ఎంతో వైభవోపేతంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో రామ్ నగర్ కాలనీ ప్రజలతోపాటు చుట్టుపక్కల ఉన్న కాలనీలో ప్రజల సైతం పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ...

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గాంధీనగర్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు చెరు కు వెంకటరాజి రెడ్డి మాట్లాడుతూ గాంధీనగర్ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో గత ఆరేళ్లుగా సీతారాముల కల్యాణాన్ని ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ఉత్సవం విజయవంతంలో అభివద్ధి కమిటీ మెంబర్లు, ఉత్సవ కమిటీ మెంబర్లు, కాలనీవాసులు, మహిళల పాత్ర కీలకం అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డెవలప్మెంట్ కమిటీ కార్యదర్శి సట్ల సత్తయ్య, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా నడికూడ మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో పురోహితులు నరహరి శర్మ ఆధ్వర్యంలో సీతమ్మకు తల్లిదండ్రులుగా బెజ్జంకి సౌమ్య- రాజేందర్ దంపతులు, శ్రీరాముడు తల్లిదండ్రులుగా మూరాల పద్మ - శ్రీనివాస్ దంపతులచే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. అలాగే సర్వపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు, అశేష భక్తజనం పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ఓ గులాపూర్, దామెర, ఊరుగొండ, వెంకటాపూర్, సింగరాజుపల్లి, దమ్మన్నపేట, దుర్గంపేట మొదలైన అన్ని గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలు దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు .ఒగ్లాపూర్‌లో ఎంపీటీసీ దుబాసి శ్రీలత రాధాకృష్ణ, మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శివాలయం వద్ద శ్రీరాములూరి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనుకుంట్ల శారద జీవన్ రావు, దామెర శంకర్, రామేశ్వరరావు, కొమ్ము ఓదెలు, దుబాసిరవి, ఆకుల రవీందర్, నాగుల సదయ్య, మహేందర్, రాస మల్ల కిరణ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో శ్రీరామనవమిని పురస్కరించుకొని బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. తమ చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ ఉత్సవాలలో పాల్గొనడం తమ అదష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. వచ్చే బ్రహ్మోత్సవాలను కూడా గ్రామస్తులు సహకారంతో వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. అనంతరం దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి, నాయకులు కర్ర ఆదిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. కళ్యాణ వేడుకలను ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, ఆరుట్ల కష్ణమాచార్యులు, శివసాయి లు వేద మంత్రోచ్చారణాల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సీనియర్ న్యాయవాది లెక్కల జలంధర్ రెడ్డి, వైద్యులు పున్నం వీరారెడ్డి దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, నిమ్మల మల్లేష్, తాటికొండ వీరస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : శ్రీరామ నవమి వేడుకలను బుధవారం ఎన్టీఆర్ నగర్, కాశిబుగ్గ ఓసిటి, కనకదుర్గ దేవాలయం, బీరన్న స్వామి, తదితరాలయాలలో ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి ఎన్టీఆర్ నగర్ లోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈవేడుకల్లో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, నందిని చిల్లీస్ ఇండస్ట్రీ యజమాని కంచ సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోపాల నవీన్ రాజ్, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్యలు పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. సీతారాముల కళ్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు, మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు, గ్రామ అభివద్ధి కమిటీ ప్రతినిధులు, ఎన్టీఆర్ నగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓ సిటీలో..

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఓ సిటీలో గల 19 సి కూడలి వద్ద సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరపు శ్రీనివాసరావు సీతారాముల కళ్యాణ మహోత్సవం గురించి క్లుప్తంగా వివరించారు కార్యక్రమంలో గోపాల నవీన్‌రాజ్ బొమ్మినేని రవీందర్ రెడ్డి సంపత్, శ్రీను, వీరారావు, శ్రీధర్‌రెడ్డి, సంతోష్, లక్ష్మి నర్సయ్య, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ మాత దేవాలయంలో...

వెంకట్రామ జంక్షన్ సమీపంలోని కనకదుర్గ మాత దేవాలయ కమిటీ అధ్యక్షు డు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం సీతారాముల కళ్యాణ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నవీన్ దంపతులు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెంకటేశ్వర శర్మ, వెంకటేశ్వర్లు, సురేష్, వేణు, వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్, శారద పాల్గొన్నారు.

బీరన్న స్వామి దేవాలయంలో...

ఉర్సు (కరీమాబాద్) లోని బీరన్న స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా కురుమ కుల పెద్ద, బీరన్న స్వామి దేవాలయ చైర్మన్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి తన ఇంటి నుండి శ్రీరాముడు సీత లక్ష్మణుడు ఆంజనేయ స్వాముల విగ్రహాలను డోలు చప్పులతో ఉర్సు ప్రతాప్ నగర్ నుండి ఊరేగింపుగా బీరన్న స్వామి ఆలయానికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, ఆలయ పూజారి బలభద్ర భాస్కర్, గౌతమ్, రాజు, శ్యామ్, దేవి, ఎలేంద్ర, ఉమా, దీపిక, దమయంతి, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సీతారాముల కల్యాణ వేడుకలు అత్యంత వైభవంగా మహోత్సవ వేడుకలను కన్నుల పండువగా సాగింది, మండల పరిధిలోని చెన్నారావుపేట, పాత మగ్దుంపురం, లింగాపురం గ్రామాలలో సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను చెన్నారావుపేట ఆలయ కమిటీ , ప్రధాన అర్చకులు బి.ఎం.శాస్త్రి, మగ్దుంపురం ఆలయ కమిటీ ,అర్చకులు గోవర్ధన రామాచార్యులు, లింగాపురం ఆలయ కమిటీ, తాజా మాజీ సర్పంచ్ తొప్పెట రమేష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రధాన అర్చకుల తో పాటు ఇతర పురోహితులు వేద మంత్రోచ్చారణాల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలకు సంబంధించిన పట్టు వస్త్రాలు, పుస్తె మట్టెలు, తదితర వస్తువులు గ్రామానికి చెందిన ననుమాస కరుణాకర్ దంపతులతో పాటు ముల్క ఐలయ్య దంపతులు స్వామి వారికి అందజేశారు. అనంతరం స్వామి వారి కళ్యాణ వేడుకల్లో పాల్గొని అన్నదానం చేశారు. తాజా మాజీ సర్పంచ్ తొప్పెట రమేష్ దంపతులు పాల్గొన్నారు. మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తొగర్రు చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం 50 కిలో బియ్యన్నీ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగపండ్ల చిన్న రాజు,మంద శంకర్ ఆకుల మహేష్, కేతిడి రాజేష్ పోలిశెటి సతీష్, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర సతీష్ రామచందర్ బాలు మల్లేష్ రాజు నరేష్ పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలం లోని చింతనెక్కొండ లో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా బుధవారం శ్రీ సీతారాముల ఆలయం లో ఆలయ పూజారి రాంబాబు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి శ్రీనివాస్, చలపతి రావు, కుడికాల శ్రీధర్, దర్నోజు దేవేందర్,ఉత్సవ కమిటీ సభ్యులు యాకూబ్ రెడ్డి,సురేష్,డీలర్ రాజు,తూర్పాటి కష్ణ,గణేష్, నాగరాజు ,వెంకటేశ్వర్లు, డీలర్ శంకర్,స్థానికులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే మండలంలోని రావూరు లో శ్రీరామ నవమి వేడుకలను కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బండి సతీష్,ఆబర్ల రవి,చీకటి శ్రీధర్,అమ్మిలాల్,గొలుసుల రాజు,రవి తదితరులు ఉన్నారు.

ఖానాపురం : మండలంలోని రంగాపురం, ధర్మరావుపేట గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయన వెంట ఆలయ నిర్మాణ దాత పాపారావు, ఎ%శీ%పిపి వేములపల్లి ప్రకాష్ రవు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపిటిసిలు షేక్ మౌలానా సుభాన్ భి, మాజీ సర్పంచ్ లు వెన్న శతి పూర్ణచందర్, కందిక సరేష్, కాస ప్రవీణ్, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : శ్రీరామనవమి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో, హనుమాన్ గుడి ప్రాంతంలోని వాగ్దేవి కళ వేదికపై కనుల పండుగగా సీతారామ కళ్యాణ మహోత్సవం పురోహితులు కష్ణ, వెంకటేశ్వర స్వామి నిర్వహించారు. రామాలయంలో పట్టు వస్త్రాలను నీల శ్రీనివాస్ రూప దంపతులు, హనుమాన్ గుడిలో రామిని చంద్రమౌళి అరుణ దంపతులు సీతారామ చంద్రులకు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రామాలయంలో కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, రాంబాబు, నారాయణ, మార్కండేయ, మల్లయ్య, నరహరి, ప్రమోద్, హనుమాన్ మాల ధారణ భక్తులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, మైలారం, ఉకల్, సన్నూరు, కొత్తూరు, తిర్మలాయపల్లి, తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బురహాన్ పల్లి గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రామ మందిరంలో అర్చకులు రామకష్ణ చార్యులు శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటించి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజ, వద్ధి అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవాచనం, కంకణపూజ, యజ్ఞోపవీత పూజ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, మాంగల్య పూజ, శ్రీ సీతాదేవికి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మండల ప్రజలు భక్తులు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గీసుగొండ : మండలంలోని కోనయమాకులలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో, స్తంభంపల్లి, వసంతపురం, మనుగొండలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఎమ్మెల్యే రేవూరి పాల్గొని శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.పూజలనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం భక్తులకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

నెక్కొండ : నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా సాగాయి. ఆలయ అర్చకులు బివిఎస్ శాస్త్రి పర్యవేక్షణలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ క్రతువు సాగింది. ఆలయంలో కొలువుదీరిన హనుమత్ లక్షణ సమేత సీతారామచంద్ర స్వామి మూలవిరాట్టులకు, ఉత్సవమూర్తులకు ప్రభాత వేళ పంచామత అభిషేకాలు నిర్వహించి కళ్యాణానికి ముస్తాబు చేశారు. ఆలయంలో కొలువైన దేవతా మూర్తులకు కూడా విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు, కళ్యాణానికి అవసరమైన ఏర్పాటు చేశారు. నెక్కొండతో పాటు పొరుగున ఉన్న పలు గ్రామాలు, గిరిజన తండాల నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచి కళ్యాణ రాముడు కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు పోటీపడ్డారు. కిక్కిరిసిన కళ్యాణ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కళ్యాణం శాస్త్రోక్తంగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సీతారామ కళ్యాణాన్ని పండితులు జరిపించారు.

బోల్లికొండలో పూజల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది:

మండలంలోని బోల్లికొండ గ్రామంలో గుట్టపై నిర్వహించే శ్రీరామ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టువస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమాన్ని పె ద్ది ప్రారంభించి, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు వెంకటేశ్వర్లు, ఎంపీపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు సూరయ్య, సంతోష్ కుమార్, చందులాల్, సోమయ్య, యాకూబ్, భద్రయ్య, వాగ్య నాయక్, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు. బోల్లి కొండ గుట్టపై జరిగే సీతారాముల కళ్యాణం మహోత్సవానికి నెక్కొండ సిఐ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో నెక్కొండ ఎస్సై మహేందర్, చెన్నారావుపేట ఎస్ఐ అరుణ్ కుమార్తోపాటు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించి కళ్యాణంలో పాల్గొన్నారు.







